1 St Year
Happy Work Anniversary.

షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 139 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 03 ఏప్రిల్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 139 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Turshday 03 April 2025 PAGES : 8 PRICE : 3/-

## తప్పుడు ప్రచారాలు చేస్తే

# రెడ్‌బుక్‌లోకి ఎక్కిస్తా



- సీబీఎన్ పీ4 విధానానికి రిలయన్స్ సీబీజీ ప్లాంట్లతో నాంది
- అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ సింగిల్ టార్గెట్
- కనిగిరి ప్రాంతంలోనే 50 సీబీజీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తాం
- త్వరలోనే కనిగిరి ట్రిపుల్ ఐటీకి శంకుస్థాపన చేస్తాం
- రిలయన్స్ సీబీజీ ప్లాంట్లతో 2.5 లక్షల మందికి ఉద్యోగావకాశాలు
- ప్రకాశం జిల్లా నా గుండెల్లో ఉంటుంది
- కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంటు ప్రారంభోత్సవ వేడుకలో మంత్రి నారా లోకేష్



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఏప్రిల్ 2)

తప్పుడు ప్రచారాలు చేస్తే రెడ్‌బుక్‌లోకి ఎక్కిస్తానని రాష్ట్ర మానవ వనరులు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హెచ్చరించారు. కనిగిరి నియోజకవర్గం పీసీ పల్లి మండలం, దివాకరపురంలో రిలయన్స్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్‌కు బుధవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు చెప్పిన పీ4 విధానానికి రిలయన్స్ సీబీజీ ప్లాంట్స్ నాంది కాబోతున్నాయని, పేదరికం లేకుండా చేయడంలో ఇదొక ముఖ్యమైన అడుగు కాబోతోందన్నారు. తొలుత బయోగ్యాస్ ప్లాంట్‌కు ఆయన భూమి పూజ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో ఆయన ప్రసంగించారు.

### నైపర్ గడ్డితో గ్యాస్

ఎటువంటి నీటివసతి లేని మెట్టప్రాంతంలోని రైతులకు ఈ ప్లాంట్స్ ద్వారా పెద్ద ఎత్తున మేలు జరుగుతుంది. నైపర్ గడ్డితో గ్యాస్ తయారు చెయ్యబోతున్నారు. ప్రభుత్వ భూములకు 15 వేలు, రైతుల భూములకు రూ. 31 వేలు కౌలు కూడా ఇవ్వబోతున్నారు. రైతులే గడ్డి పెంచి ఇస్తే టన్నుకు నిర్ణీత ధర చెల్లిస్తారు. రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేసే మిగతా 2లో




## డీలిమిటేషన్‌పై ఆందోళన..

# ప్రధానితో భేటీకి సమయం కోరిన స్టాలిన్

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 2)



లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కేంద్రంపై పోరాడుతున్నారు. తాజాగా డీలిమిటేషన్‌కు సంబంధించిన మెమోను సమర్పించడానికి ప్రధాని నరేంద్ర మోదీ ని స్టాలిన్ సమయం కోరారు. ఈమేరకు గతనెల 27న ఆయన మోదీకి ఒక లేఖ రాశారు. ఆ లేఖను స్టాలిన్ బుధవారం ఎక్స్ వేదికగా పంచుకున్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు వివిధ పార్టీల నేతలతో ఇటీవల స్టాలిన్ అఖిలపక్ష సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. డీలిమిటేషన్‌పై పలు తీర్మానాలు చేశారు. ఈక్రమంలో దీనికి సంబంధించిన మెమోను అందించేందుకు మోదీని సమయం కోరినట్లు స్టాలిన్ తెలిపారు. మిగతా 2లో

## పవన్ కల్యాణ్, షర్మిలపై బొత్స సత్యనారాయణ విమర్శలు

పవన్ తీరు చూస్తుంటే గబ్బర్ సింగ్-3 గుర్తుకు వస్తోందన్న బొత్స



## దేవాదాయ చట్టాలపై రిట్‌పిటిషన్ల మూసివేత

ఆయా రాష్ట్రాల హైకోర్టులకే వెళ్లాలన్న సుప్రీం



(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 2)

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, పుదుచ్చేరి దేవాదాయ, ధర్మాదాయ చట్టాలను సవాల్‌చేస్తూ మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి తదితరులు దాఖలుచేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాలను సుప్రీంకోర్టు మూసివేసింది. ఈ చట్టాల్లో ఉన్న అభ్యంతరాలపై పిటిషనర్లు ఆయా రాష్ట్రాల హైకోర్టులకే వెళ్లాలని జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ సతీష్‌చంద్రశర్మలతో కూడిన ధర్మాసనం మంగళవారం ఉత్తర్వులు జారీచేసింది. ఇందుకు సంబంధించి సుప్రీంకోర్టులో దాఖలైన అన్నిరకాల పిటిషన్లపై విచారణను ముగిస్తున్నట్లు స్పష్టంచేసింది. "ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, పుదుచ్చేరిల్లోని దేవాదాయ ధర్మాదాయ చట్టాలను సవాలచేస్తూ ఇక్కడ దాఖలుచేసిన పిటిషన్లలో పాలక మండళ్ల నియామకాలు తదితరాలకు సంబంధించి కొన్ని ఉపశమనాలు కోరారు. వీటిపై ఆయా రాష్ట్రాల హైకోర్టులను ఆశ్రయించమని పిటిషనర్లకు సూచిస్తున్నాం. పిటిషనర్లు హైకోర్టులో కేసులు దాఖలుచేశాక అందులోని అంశాలను విభిన్న సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక కోణాల్లో పరిశీలించాలని సూచిస్తున్నాం. ఈ కేసులపై ప్రత్యేక నిపుణుల కమిటీ సాయంకూడా తీసుకోవచ్చు" అని జస్టిస్ నాగరత్న తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆలయాలకు మిగులు నిధులు ఉంటే వాటిని ఏ సంక్షేమ కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నారు? భక్తుల సౌకర్యాలు పెంచడానికి మిగతా 2లో

## ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన నాగబాబు



(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 2)

ఇటీవల ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. ఇవాళ నాగబాబు ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేశారు. ఏపీ శాసనమండలి చైర్మన్ మోషేన్ రాజు... నాగబాబుతో ప్రమాణ స్వీకారం చేయించారు.

మండలి చైర్మన్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు, జనసేన నేతలు హాజరయ్యారు. శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని... భారతదేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడతానని... అంటూ నాగబాబు ప్రమాణం చేశారు. అనంతరం నాగబాబు సతీసమేతంగా మిగతా 2లో



## కొన్ని పార్టీల నాయకత్వం ఐదుగురి చేతుల్లోనే ఉంటుంది: అమిత్ షా

- వక్ఫ్ సవరణ బిల్లుపై సభలో చర్చ సందర్భంగా అమిత్ షా వర్సెస్ అఖిలేశ్ యాదవ్
- ప్రపంచంలోని అతిపెద్ద పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకోలేకపోతోందని అఖిలేశ్ ఎద్దేవా
- కుటుంబ పార్టీల నుంచి ఎన్నుకోవడం సులభమే అన్న అమిత్ షా
- 13 కోట్ల మంది సభ్యుల నుంచి అధ్యక్షుడి ఎన్నికకు సమయం పడుతుందని వ్యాఖ్య

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 2)

కొన్ని పార్టీల నాయకత్వం కేవలం ఐదుగురి చేతుల్లోనే ఉంటుందని, వారి నుండే అధ్యక్షుడు వస్తారని, కానీ బీజేపీలో ఒక ప్రక్రియ ఉంటుందని, 12 నుంచి 13 కోట్ల పార్టీ సభ్యుల నుంచి ఒకరిని ఎంపిక చేసుకోవాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. వక్ఫ్ సవరణ బిల్లుపై లోక్‌సభలో జరుగుతోన్న చర్చలో భాగంగా సమాజ్‌వాది మిగతా 2లో



మొదటి పేజీ తరువాయి

# తప్పుడు ప్రచారాలు చేస్తే రెడ్‌బుక్‌లోకి ఎక్కిస్తా



సీబీజీ ప్లాంట్లన్నీ పూర్తిస్థాయిలో పనిచేస్తే ఏటా 110 లక్షల మెట్రిక్ టన్నుల ఆర్గానిక్ ఎరువు కూడా తయారు అవుతుంది. ఈ ప్లాంట్ల ద్వారా గ్రామీణ యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు రాబోతున్నాయి. నేను ప్రకాశం జిల్లా వచ్చిన ప్రతీ సారి మీరు చూపించే ప్రేమ, ఆప్యాయత నేను మర్చిపోలేను. ప్రకాశం జిల్లాలో పేదరికం లేకుండా చెయ్యడమే మా లక్ష్యం. రానున్న అయిదేళ్లలో ఆ లక్ష్యాన్ని సాధించి తీరుతాం.

**సీబీజీ హబ్ గా మారనున్న కనిగిరి**

ఏపీలో కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్స్ పెట్టడానికి రిలయన్స్ ముందుకు వచ్చింది. ఈ రంగంలో 65 వేల కోట్ల పెట్టుబడి పెట్టబోతోంది. దీని ద్వారా 500 ప్లాంట్లు పెట్టడానికి రిలయన్స్ ముందుకు వచ్చింది. తద్వారా 2.5 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు రాబోతున్నాయి. ప్రకాశం, అనంతపురం, చిత్తూరు, కడపలో 5 లక్షల ఎకరాల బీడు భూమిని వినియోగంలోకి తీసుకురాబోతున్నాం. నేను యువగళం ప్రకాశం జిల్లాకు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నాను. రిలయన్స్ మొదటి సీబీజీ ప్లాంట్ ను కనిగిరిలో ప్రారంభించాను. ప్రకాశం జిల్లాలో ఐదు వేల ఎకరాలు బీడు భూములు ఇచ్చాం. కనిగిరిలో 497 ఎకరాలు కేటాయించాం. కనిగిరి ప్లాంట్ రిలయన్స్ సీబీజీ ప్లాంట్ హబ్ గా మారబోతుంది. ఇక్కడే ఐదు ప్లాంట్స్ రాబోతున్నాయి.

**ప్రకాశం జిల్లా నా గుండెల్లో ఉంటుంది**

ఉమ్మడి ప్రకాశం జిల్లా అంటే నాకు మొదట గుర్తొచ్చేది పౌరుషం, ప్రేమ. ఇక్కడి ప్రజలకు పౌరుషం ఎక్కువే, ప్రేమ ఎక్కువే. ప్రకాశం జిల్లా ప్రజలకు టీడీపీ అన్నా, చంద్రబాబు అన్నా ఎనలేని ప్రేమ. 2019లో ఎదురుగాలి ఉన్నా టీడీపీని నాలుగు సీట్లలో గెలిపించారు. 2024లో 10 సీట్లలో టీడీపీ అభ్యర్థులకు ఘన విజయాన్ని చేకూర్చారు. యువగళం పాదయాత్ర చేసినప్పుడు ఇక్కడ ప్రజల కష్టాలు చూశాను. ప్రకాశం జిల్లాలో యువగళం ఒక ప్రభంజనంగా మారింది. నేను ఆ రోజే చెప్పా, మీరు చూపించిన ప్రేమకు రెండింతలు తిరిగి ఇస్తానని. ప్రకాశం జిల్లా నా గుండెల్లో ఉంటుంది అని. 2014లో రాష్ట్ర విభజన జరిగింది. కట్టు బట్టలతో మనం ప్రయాణం ప్రారంభించాం. అందరి ఆమోదంతో అమరావతిని రాజధానిగా ప్రకటించాం. ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ ఎజెండాగా పనిచేశాం. అనంతపురంను ఆటోమొబైల్ హబ్ చేశాం. చిత్తూరు, కడపలో ఎలక్ట్రానిక్స్ తయారీ కంపెనీలు తీసుకొచ్చాం. కర్నూలుకు రెన్యూవబుల్ ఎనర్జీ కంపెనీలు తీసుకొచ్చాం. ప్రకాశం జిల్లాకు అతిపెద్ద పేపర్ మిల్ తీసుకొస్తే ఆ కంపెనీని గత ప్రభుత్వం రానివ్వలేదు. ఉభయగోదావరి జిల్లాలను ఆక్వా రంగంలో నంబర్-1గా నిలబెట్టాం. ఉత్తరాంధ్రను ఐటీ, ఫార్మా హబ్ గా తయారు చేశాం.

**గత అయిదేళ్ల పాలనంతా విధ్వంసమే!**

2019 నుంచి 2024 వరకూ ఎం జరిగిందో మీరంతా చూశారు. రాష్ట్రంలో విధ్వంస పాలన నడిచింది. కొత్త కంపెనీలు తీసుకురాకపోగా ఉన్న కంపెనీలను తరిమేశారు. లులూ, అమర్ రాజా, హెచ్ఎస్బీసీ, జాకీ లాంటి అనేక కంపెనీలను బెదిరించి బయటకు పంపేశారు. నేను ఆ రోజే ఛాలెంజ్ చేశా... మీరు తెచ్చిన ఒక్క కంపెనీ పేరు చెప్పండి అని. ఇప్పటి వరకూ ఆ సైడ్ నుంచి సౌండ్ లేదు. దేశంలో ఏ పార్టీ చేయని సాహసం మేం చేశాం. ఎన్నికల ముందు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం అని చెప్పిన దమ్మున్న పార్టీ టీడీపీ. ఆ హామీ ఇచ్చే నేను అనేక మందితో మాట్లాడాను. అందరూ నీ ధైర్యం ఏంటి అని అడిగారు. నా ధైర్యం ఒక్కటే. నా బ్రాండ్ ఒక్కటే దటీజ్ సీబీఎన్ అని చెప్పా. 2024లో సైకో పాలనకు బైబై చెప్పి రాష్ట్ర ప్రజలు ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారు. గెలిచిన మొదటి రోజు నుంచే ఉద్యోగాల వేట మొదలుపెట్టాం. యువగళం పాదయాత్ర నాలో మార్పు తెచ్చింది. జీడీ నెల్లూరు నియోజకవర్గంలో పాదయాత్ర సమయంలో ఒక కుగ్రామంలో ఒక తల్లి రోడ్డుపై బోండాలు వేస్తోంది. ఆకలివేస్తోంది, బోండాలు పెట్టమని అడిగా. ఆమెను ఏం కావాలని అడిగాను. మద్యానికి బానిసై నా భర్త చనిపోయాడు, 30ఏళ్లుగా టిఫిన్ కొట్టుపెట్టుకుని జీవనం సాగిస్తున్నా. ఇద్దరు బిడ్డలను చదివిస్తున్నా, వారికి ఉద్యోగాలు కావాలని కోరింది. మరుసటిరోజే సీఎం చంద్రబాబుకు ఫోన్ చేసి మ్యానిఫెస్టోలో మొదటిహామీగా 20 లక్షల ఉద్యోగాలు పెట్టాలని కోరాను.



**సీబీఎన్ బ్రాండే మా ధైర్యం!**

మొన్నే ఢిల్లీలో ఒక ఇంటర్వ్యూ కి వెళ్ళా. అక్కడ యాంకర్ ఒక ప్రశ్న అడిగారు. తెలంగాణకు హైదరాబాద్ ఉంది, తమిళనాడుకి చెన్నై ఉంది, కర్ణాటక కు బెంగుళూరు ఉంది. ఆంధ్రప్రదేశ్ కు ఏమి ఉంది అని అడిగారు. నేను ఆయనకు ఆంధ్రప్రదేశ్ కు చంద్రబాబు ఉన్నారని చెప్పా. ఇప్పటికే 8 లక్షల కోట్ల పెట్టుబడులు, వాటి ద్వారా 5 లక్షల ఉద్యోగాలు కల్పించడానికి ఒప్పందాలు చేసుకున్నాం. రిలయన్స్, ఎన్టీపీసీ, ఆర్సీలార్ మిట్టల్, బీపీసీఎల్, టాటా పవర్, టీసీఎస్, ఎల్జీ ఎలక్ట్రానిక్స్. ఇలా అనేక కంపెనీలు రాష్ట్రానికి క్యూకట్టాయి. నా లక్ష్యం ఒక్కటే కుటుంబంలో ఒక్క ఉద్యోగం వస్తే ఆ కుటుంబం పరిస్థితులు మారిపోతాయి. పేదరికం లేకుండా చేయ్యాలి అంటే ఉద్యోగాలు కల్పించాలి. 5 ఏళ్లలో రాష్ట్రంలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే నా సింగిల్ టార్గెట్.

**రిలయన్స్ తో బాబుకు ప్రత్యేకమైన అనుబంధం**

రిలయన్స్ ఫౌండర్ ఛైర్మన్ ధీరూభాయ్ అంబానీతో చంద్రబాబుకు మంచి అనుబంధం ఉంది. జామ్‌నగర్‌లో ఉన్న రిలయన్స్ రిఫైనరీ చూడటానికి వెళ్ళినప్పుడు చంద్రబాబు టెలికాం రంగంలో విప్లవం రాబోతుంది అని ధీరూభాయ్ అంబానీతో చెప్పారు. చంద్రబాబుపై నమ్మకంతో ఆ రోజుల్లోనే ధీరూభాయ్ అంబానీ టెలికాం రంగంలో పెట్టుబడులు పెట్టారు. ఆ తరువాత ఆ అనుబంధం రిలయన్స్ ఛైర్మన్ ముకేశ్ అంబానీతో కూడా కొనసాగుతుంది. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తరువాత నేను ముకేశ్ అంబానీని, అనంత్ అంబానీని, రిలయన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పీఎంఎస్ ప్రసాద్ ని కలిసి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించాను. ఏపీ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కాదు... స్పీడ్ ఆఫ్ డూయింగ్ లో ముందుందని చెప్పాను. 21 రోజుల్లో ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ (ఐస్ ) తీసుకొస్తానని హామీ ఇచ్చాను. కానీ 30 రోజులు పట్టింది. అడిగిన వెంటనే ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టడానికి అంగీకరించిన ముకేశ్ అంబానీ, అనంత్ అంబానీ, రిలయన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పీఎంఎస్ ప్రసాద్ కు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

**కనిగిరి ట్రిపుల్ ఐటీకి త్వరలోనే శంకుస్థాపన**

ప్రకాశం జిల్లాకు ఎప్పుడు వచ్చినా తన పాదయాత్ర గుర్తొస్తుంది. తన పై చూపిన ప్రేమ, అభిమానం ఎప్పుడూ మర్చిపోను. కనిగిరిలో ట్రిపుల్ ఐటీకి త్వరలోనే శంకుస్థాపన చేస్తా. కనిగిరి రైల్వే ప్రాజెక్టుకు ఏప్రిల్‌లో అవసరమైన నిధులిస్తాం. ఆగస్టులో సీఎంను రప్పించి రైల్వే ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తాం. మిగిలిపోయిన వెలుగొండ పనులు పూర్తిచేసి చివరి ఎకరాకు సైతం సాగునీరు అందిస్తాం. తాగునీటి శాఖ మంత్రి, నా సోదరుడు పవనన్న కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించి ఆగిపోయిన జల్ జీవన్ మిషన్ పనులను ప్రారంభించారు. రాబోయే రోజుల్లో ప్రతిగడపకు తాగునీరు అందిస్తాం. వైసీపీ నాయకుల దుష్ప్రచారం చూస్తుంటే జాలివేస్తోంది. వారు చేయరు, చేసేవాళ్లను చేయనీయరు. బయోగ్యాస్ ప్లాంటుపై అపోహలు సృష్టిస్తున్నారు. అనవసరంగా అడ్డుపడితే ఎర్రబుక్ లోకి ఎక్కుతారు. నేను మంచి పనిచేయడానికి వచ్చా. అధికారంలోకి వచ్చిన 10నెలల్లోనే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుతో ప్రకాశం జిల్లాకు వచ్చా. తప్పుడు ప్రచారం చేస్తే ఎవరినీ వదిలిపెట్టను. ఆనాడు బీసీ గర్జన పేరుతో మేం ప్రకాశం జిల్లాలో కార్యక్రమం పెడితే ఉదయభాను యాంకర్‌గా వచ్చారు. ఆనాడు బీసీ సోదరులపై దాడులను నిలదీశాం. ఉదయభానును ట్రోల్ చేశారు. బీసీ నేతలపై దొంగ కేసులు పెట్టారు. తన పై కూడా 23 కేసులు పెట్టారు. తగ్గేదే లేదని చెప్పాను. 94 శాతం సీట్లతో మీరు మమ్మల్ని గెలిపించారు. మీకు అండగా నిలుస్తాం.

**కనిగిరి నియోజకవర్గంలోనే 50 ప్లాంట్లు**

పాదయాత్ర సమయంలో సాయంత్రం సరదాగా కూర్చుని మాట్లాడుకునేవాళ్లం. మన ప్రాంతంలో ఏం మార్పుతేవాలనే విషయమై చర్చించేవాళ్లం. మా ప్రాంతంలో వలసలకు చెక్ పెట్టాలని ఉగ్ర నరసింహారెడ్డి చెప్పారు. అది గుర్తుపెట్టుకొని నేను, గొట్టిపాటి మొదటి సీబీజీ ప్లాంట్ కనిగిరిలో ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. రిలయన్స్ ఆధ్వర్యాన మొదటి వంద సీబీజీ ప్లాంట్లు ప్రకాశం జిల్లాకు తేవాలని నిర్ణయించాం. ఈ ప్రాంత రైతులు 50 వేల ఎకరాలు కౌలుకు ఇస్తారని ఉగ్ర చెప్పారు. చెప్పిన ప్రకారం భూములిస్తే ఇక్కడే 50 ప్లాంట్లు ఏర్పాటు చేస్తాం. గత పదిరోజులుగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి అవిశ్రాంతంగా పని చేశారు. కనిగిరి ప్రజల కోసం ఆయన కష్టపడ్డారు. ఇక్కడ ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా ఇక్కడే ఉద్యోగాలు కల్పించాలని ఆయన కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, ఆనం రాంనారాయణరెడ్డి, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, చీఫ్ సెక్రటరీ విజయానంద్, ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ట్రాన్స్ కో ఎండి కీర్తి చేకూరి, ఎమ్మెల్యేలు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, బిఎన్ విజయకుమార్, ఇంటూరి నాగేశ్వరరావు, ఎంఎం కొండయ్య, ఏలూరి సాంబశివరావు, కాకర్ల సురేష్, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, ఏపి మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, 20 సూత్రాల కార్యక్రమం అమలు ఛైర్మన్ లంకా దినకర్, అగ్రికల్చర్ మిషన్ వైస్ ఛైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, దర్శి ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి, రిలయన్స్ ఇండస్ట్రీస్ డైరక్టర్ పీఎంఎస్ ప్రసాద్, ఆర్ఐఎల్ మెంటర్ పీవీఎల్ మాధవరావు, రిలయన్స్ బయో ఎనర్జీ సీఈఓ హరీంద్ర కే త్రిపాఠి, నెడ్ క్యాప్ వీసీ అండ్ ఎండీ కమలాకర్ బాబు, సర్పంచ్ తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## డీలిమిటేషన్‌పై ఆందోళన..
# ప్రధానితో భేటీకి సమయం కోరిన స్టాలిన్

ఈ కీలక అంశంపై మా వినతిని వినిపించేందుకు అత్యవసరంగా సమయం ఇవ్వాలని ఆయన ఈసందర్భంగా అభ్యర్థించారు. స్పందన కోసం ఎదురుచూస్తామన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన 2026లో జరగనుంది. ఇందుకు అనుసరించే విధివిధానాల వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం వాటిల్లుతుందన్న ఆందోళన రేగుతోంది. ఇటీవల డీఎంకే నేతృత్వంలో నిర్వహించిన సమావేశంలో జనాభా ఆధారిత పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు చట్టాల రూపకల్పనలో ప్రాతినిధ్యం తగ్గుతుందని స్టాలిన్ ఆరోపించారు. సొంత దేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతామన్నారు. ఈసందర్భంగా తమ నిరసన పునర్విభజనకు వ్యతిరేకం కాదని ఆయన స్పష్టం చేశారు. న్యాయబద్ధంగా, పారదర్శకంగా డీలిమిటేషన్ చేయాలని తాము డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా కేరళ సీఎం పినరయి విజయన్ ఎలాంటి చర్చలు చేపట్టకుండానే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని కేంద్రం భావిస్తోందని, అది మనకు డేంజర్ బెల్ లాంటిదేనన్నారు.

# ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన నాగబాబు

ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. నాగబాబు, పద్మజ దంపతులు సీఎం కార్యాలయానికి వెళ్లి చంద్రబాబుకు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా చంద్రబాబు... నాగబాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. నాగబాబుకు శాలువా కప్పి, వెంకటేశ్వరస్వామి ప్రతిమను బహూకరించారు.

# పవన్ కల్యాణ్, షర్మిలపై బొత్స సత్యనారాయణ విమర్శలు

(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 2)

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిలపై వైసీపీ ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ విమర్శలు గుప్పించారు. కాకినాడ పోర్ట్ నుంచి బియ్యం స్మగ్లింగ్ అవుతోందని పవన్ అంటున్నారని... స్మగ్లింగ్ చేస్తున్న వాళ్లపై చర్యలు తీసుకోవద్దని ఎవరన్నారని ప్రశ్నించారు. పవన్ తీరు చూస్తుంటే గబ్బర్ సింగ్-3 గుర్తుకు వస్తోందని అన్నారు.

మంత్రి ప్రమేయం లేకుండానే ఇలాంటి కార్యక్రమాలు జరుగుతాయా? అని ప్రశ్నించారు. పవన్ చిత్తశుద్ధిని తాను శంకించడం లేదని చెప్పారు. 2004లో మంత్రి అయినప్పుడు తనకు ఎన్నో అధికారాలు ఉంటాయని భ్రమ పడ్డానని తెలిపారు. మంత్రి పదవి వచ్చినప్పుడు తొలుత 'హా' అంటామని... ఆ తర్వాత 'ఆ' అంటామని చెప్పారు.

షర్మిల ఒక రాజకీయ పార్టీ నాయకురాలిగా మాట్లాడటం లేదని బొత్స అన్నారు. ఆమెను మీరు గుర్తిస్తున్నారేమో కానీ, తాము మాత్రం గుర్తించడం లేదని చెప్పారు. పీసీసీ చీఫ్ గా పలు అంశాలపై మాట్లాడాలని, వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ మాట్లాడకూడదని అన్నారు. గతంలో తాను కూడా పీసీసీ అధ్యక్షుడిగా పని చేశానని గుర్తు

# కొన్ని పార్టీల నాయకత్వం ఐదుగురి చేతుల్లోనే ఉంటుంది: అమిత్ షా

పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, అమిత్ షా మధ్య వాగ్వాదం జరిగింది.ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ అని చెప్పుకునే బీజేపీ తన అధ్యక్షుడిని ఎన్నుకోలేకపోతోందని అఖిలేష్ యాదవ్ ఎద్దేవా చేశారు.అమిత్ షా స్పందిస్తూ, అఖిలేష్ నవ్వుతూ ఒక విషయం వెల్లడించారని, తాను కూడా నవ్వుతూనే సమాధానం చెబుతానని, కొన్ని పార్టీల నాయకత్వం ఐదుగురి చేతుల్లోనే ఉంటుందని, వారి నుంచి అధ్యక్షుడు వస్తారని కౌంటర్ ఇచ్చారు.ఐదుగురి నుంచే అధ్యక్షుడిని తీసుకుంటారు కాబట్టి మీకు సమయం పట్టదని చురక అంటించారు. మరో పాతికేళ్లు మీరే అధ్యక్షుడిగా కొనసాగుతారని అన్నారు. అందులో మార్పు ఉండదని పేర్కొన్నారు. కోట్లాది మంది నుంచి తాము అధ్యక్షుడిని ఎంపిక చేసుకోవాలి కాబట్టి తమకు సమయం పడుతుందని చెప్పారు.

# దేవాదాయ చట్టాలపై రిట్‌పిటిషన్ల మూసివేత

ఎలా వాడుతున్నారు? మిగులు నిధులను ఏం చేస్తున్నారు.. అన్నది హైకోర్టులు పరిశీలిస్తాయన్నారు. కొన్ని ప్రైవేటు ఆలయాలు బాగా పనిచేస్తున్నాయని, అవి నిధులను ఎలా ఉపయోగిస్తున్నాయో చెప్పాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. ఆలయాల్లో పనిచేస్తున్న ఎవరైనా తాము ఆలయం కోసం పనిచేస్తున్నామని గుర్తుపెట్టుకోవాలి తప్పితే దాన్ని ప్రభుత్వ పనిగా చూడకూడదన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఆలయ పాలకమండళ్లలో మార్పులు చేసి సొంత మనుషులను నియమించుకుంటున్నట్లు తాము ప్రసారమాధ్యమాల్లో చూశామని, ఇవే అంతిమంగా ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు.

# సోలార్ కంపెనీకి అండగా ఉన్న పార్టీలకు గుణపాఠం చెబుతాం

## కరేడు మాజీ ఎంపీటీసీ సభ్యుడు మిరియం శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 2)

మండలంలోని కరేడు గ్రామ పంచాయితీ పరిధిలో సోలార్ కంపెనీ వారికి 8300 ఎకరాల భూమి కేటాయిస్తూ ప్రభుత్వం జీవో తీసుకురావటం దారుణమని తెలిసి కూడా ప్రజల పక్షాన నిలబడకుండా సోలార్ కంపెనీకి అండగా వున్న అన్ని రాజకీయ పార్టీల నాయకులకు రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెబుతామని కరేడు మాజీ ఎంపీటీసీ సభ్యుడు మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటన లో రాజకీయ పార్టీ నాయకుల చర్యలను ఖండించారు ఎన్నికల సమయంలో గడపగడప తిరిగి ఓట్లు అడిగిన నాయకులు నేడు మా గ్రామ ప్రజల పక్షాన నిలబడకుండా పరోక్షంగా సోలార్ కంపెనీ వారికి అనుకూలంగా వ్యవహరించటం దారుణమన్నారు కందుకూరు నియోజకవర్గ రాజకీయ నాయకులు కొందరు సోలార్ కంపెనీ వారికి అనుకూలంగా వ్యవహరిస్తూ తమ అనుచరుల ద్వారా లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని అది మంచి పద్ధతి కాదని శ్రీనివాసులు అన్నారు మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే రైతుల పక్షాన పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు లేని పక్షంలో రానున్న రోజులలో ఎన్నికల సందర్భంగా తగిన గుణపాఠం చెబుతామని శ్రీనివాసులు తెలిపారు. సోలార్ కంపెనీ వలన ప్రజలు ఏ విధంగా ఇబ్బందులు గురవుతారు చెప్పకుండా కొందరు మాజీ రాజకీయ నాయకులు కపట నాటకం ఆడుతున్నారని శ్రీనివాసులు తెలిపారు ప్రజల తిరుగుబాటు ముందు ఏ ప్రభుత్వం అయినా పునరాలోచన చేయక తప్పదని శ్రీనివాసులు తెలిపారు. ప్రభుత్వం ఎంతటి కఠినమైన నిర్బంధాన్ని ప్రయోగించిన సోలార్ కంపెనీకి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమానికి సిద్ధంగా ఉన్నామని శ్రీనివాసులు తెలిపారు. ఓ రాజకీయ పార్టీ నాయకులారా మీరు ప్రజల పక్షాన నిలబడతారా లేక సోలార్ కంపెనీ యాజమాన్యాల వైపు నిలబడతారు తెలుసుకోండని హెచ్చరించారు.

# కాపు సంఘం కార్యాలయం ప్రథమ వార్షికోత్సవం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 2)

ప్రకాశం జిల్లా కాపు సంఘం "కార్యాలయం ప్రథమ వార్షికోత్సవం" సందర్భంగా రంగా సెంటర్,రామ్ నగర్ 1వలైన్,ఒంగోలు కేంద్ర కార్యాలయం నందు అధ్యక్షుడు కొక్కిరాల సంజీవకుమార్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం కాపు ముఖ్యనేతలతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముందుగా ఈ మధ్య కాలంలో చనిపోయిన కాపు ప్రముఖులు కాపు కళ్యాణ మండపం మాజీ అధ్యక్షుడు స్వర్గీయ గాదె వెంకట కృష్ణారావు, స్వర్గీయ తోటపల్లి వెంకట రంగారావు, కార్యవర్గ సభ్యులు ఓగిరాల రాధాకృష్ణ మూర్తిలకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం ప్రముఖ కవి కళామిత్రమండలి(తెలుగు లోగిలి) సంస్థ జాతీయ అధ్యక్షుడు మన కాపు ముద్దు బిడ్డ డాక్టర్ నూనె అంకమ్మ రావుకి 2025వ సంవత్సరానికి గాను విశ్వావసు నామ సంవత్సర ఉగాది పురస్కారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అందుకున్న సందర్భంగా వారికి కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. సి.వి.యన్ రీడింగ్ రూం,క్లబ్ నందు నూతనంగా ఎన్నికైన మన కాపు ముద్దుబిడ్డలు అధ్యక్షులు- ఈదుపల్లి గురునాధరావు, కోశాధికారి-ఆరిగ వీర ప్రతాప్, సంయుక్త కార్యదర్శి-తోట సాయి నవీన్, కార్యవర్గ సభ్యులు-జల్లిపల్లి పూర్ణచంద్రరావు,తోట శ్రీధర్ బాబులకు ఘనంగా సత్కరించారు. విశిష్ట సేవలందించిన కాపు ప్రఖులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు బండారు సుబ్బారావు, అయినాబత్తిన ఘనశ్యాం,వర్ధ శేషయ్య, పసుపులేటి శ్రీనివాసరావు,కొల్లా నారాయణ, పెరూరి ఫణీంద్ర, నారపుశెట్టి రామ మోహన్ రావు, జాష్ఠ ప్రసాద్, డాక్టర్ నారపుశెట్టి శ్రీనివాసరావు,కొల్లా హనుమంతరావు, కుర్రా ప్రసాద్ బాబు,చెరుకూరి ఫణీంద్ర,నక్కా ప్రమీల,సుంకర కళ్యాణి, సిరి గిరి శ్రీనివాసరావు, పోగుల మురళి, ప్రధాన కార్యదర్శి తంజావూరి శ్రీనివాసమూర్తి, ఉపాధ్యక్షుడు నరహరి సాంబయ్య, చింతలపల్లి నారాయణ,బూదే రామ్ రాజ్ కుమార్,అయినాబత్తిన గోపికృష్ణ,కోళ్ళ సుబ్బారావు స్వామి,మేకల నరసింహరావు, మేకల నారాయణ, మిరియాల వెంకటేశ్వర్లు, కుంచాల బాలసుబ్రమణ్యం,తాటి యల్లమంద, చెన్నంశెట్టి శివ,యన్.యస్.పి.శేఖర్,వల్లంశెట్టి హనుమంతరావు లింగిశెట్టి సుబ్బారావు,శెట్టి పాపారావు,శెట్టి సుబ్రమణ్యం, పసుపులేటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.



షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

## ప్రకాశం

# 20 లక్షల ఉద్యోగాల కల్పనే కూటమి లక్ష్యం



మంత్రి లోకేష్
మళ్లీ ట్రిపుల్ ఐటి శంకుస్థాపనకు వస్తా
అప్పుడు కార్యకర్తలతో కలుస్తా
వెలిగొండను మేమే పూర్తి చేస్తాం
పరిశ్రమల స్థాపనే ప్రభుత్వ లక్ష్యం
ఉగ్ర పొట్టోడు కాదు....ఉగ్ర నరసింహుడు
ఇంటింటికి కుళాయి నీరు అందిస్తాం




(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఏప్రిల్ 2)

కూటమి ప్రభుత్వ పాలనలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యమని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. పీసీపల్లి మండలం దివాకరపల్లిలో బయోగ్యాస్ ప్లాంట్‌కు బుధవారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో ప్రజల కష్టాలను స్వయంగా చూశానన్నారు. రోడ్డు పక్కనే బజ్జీలు వేసుకునే మహిళను ప్రభుత్వం ఏమి చేస్తే బాగుంటుందని తాను అడగ్గా 30 ఏళ్ళుగా బజ్జీలు వేసుకుంటూ నా ఇద్దరి పిల్లలను చదివించుకున్నానని, అలాంటి పిల్లలకు ఉద్యోగాలు కల్పించాలని ఆమె కోరిందన్నారు. పాదయాత్ర నుండే ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఫోన్ చేసి యువతకు ఉద్యోగాలు కల్పించే విషయమై మ్యానిఫెస్టోలో పెట్టాలని కోరానన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉద్యోగాల కల్పనకు పరిశ్రమలు తెస్తున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పరిశ్రమలను బయటకు తరిమారన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా బీడు భూములను సాగులోకి తెస్తామన్నారు.

**ట్రిపుల్ ఐటి శంకుస్థాపనకు మళ్ళీ వస్తా....**

ప్రకాశం జిల్లా ప్రజలకు ప్రేమ, పగ రెండూ ఉంటాయని కానీ టీడీపీకి జిల్లా ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. యువగళంలోనే మీ ఆదరాభిమానాలకు తనలో మరింత ఉత్సాహం వచ్చిందన్నారు. ట్రిపుల్ ఐటి శంకుస్థాపనకు వచ్చినపుడు కార్యకర్తలను కలుస్తానని వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఆగష్టులో రైల్వే లైన్ పనులు ప్రారంభిస్తామన్నారు.

**పొట్టోడు కాదు....ఉగ్ర నరసింహుడు...**

మీ ఎమ్మెల్యే ఉగ్ర పొట్టోడు కాదని....ఉగ్ర నరసింహుడు అని మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. యువగళం పాదయాత్రలో ఎన్నికల సమయంలో మీ ప్రాంతానికి ఇచ్చిన హామీల పై తనను వెంటాడుతూ కనిగిరి అభివృద్ధి కోసం మీ ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని కితాబిచ్చారు.

సీబీజీ ప్లాంట్‌కు భూమి పూజ అనంతరం ఏర్పాటు చేసిన సభలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో పరిశ్రమల సాధనలో కృషిచేసిన మంత్రి నారా లోకేష్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సీఎస్ విజయానంద్‌కి, రిలయన్స్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ప్రకాశం జిల్లా చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజు. రిలయల్స్ తన మొదటి సీబీజీ ప్లాంట్‌ను ప్రకాశం జిల్లాలో స్థాపించడం పట్ల సంతోషంగా ఉందన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవ మరువలేనిదని తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వల్లే ఇది సాధ్యమైంది. 20 లక్షల ఉద్యోగాల కల్పనను కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఉన్న పరిశ్రమలను పొరుగు రాష్ట్రాలకు తరిమివేసిందన్నారు. నేడు అనేకమంది పారిశ్రామికవేత్తలు ఏపీవైపు చూస్తున్నారంటే అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషే కారణం అని చెప్పారు. ఇప్పటికే 5 లక్షలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కూటమి ప్రభుత్వం ముందడుగు వేసిందని, సూపర్ సిక్స్ హామీలను నెరవేరుస్తున్నామన్నారు. రెండొందల పెన్షన్ ను రూ.2వేలు చేశాం. జగన్ రెడ్డి వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదేళ్లు పట్టింది. నేడు పెన్షన్ రూ.4వేలు చేయడం జరిగింది. త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్ రానుంది. ఎస్సీ వర్గీకరణ పూర్తిచేసి ఈ నెలలోనే నోటిఫికేషన్ ఇవ్వనున్నాం. దీపం-2 పథకం ద్వారా మహిళలకు అండగా నిలుస్తున్నాం. విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం అందజేస్తామన్నారు. ప్రకాశం జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషిచేస్తోంది. పేదల సేవలో ముఖ్యమంత్రి గారు ఉన్నారు. ఇంటి నిర్మాణానికి నిధులు ఇస్తున్నాం. గత ప్రభుత్వంలో మంజూరైన ఇళ్లకు కూడా సాయం పెంచడం జరిగిందన్నారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన 9 నెలల్లోనే దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని పెన్షన్‌లను ఇస్తున్నాం. ఒక్క పెన్షన్‌లకే ఏడాదికి రూ.30వేల కోట్లు ఖర్చు పెడుతున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. ఇచ్చిన హామీల ప్రకారం ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించాం. ఉచిత ఇసుకను అందిస్తున్నాం. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ మే నెలలో అందిస్తాం. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు మంత్రి నారా లోకేష్ కృషిచేస్తున్నాం. మారుమూల ప్రాంతమైన కనిగిరికి రిలయన్స్ సీబీజీ ప్లాంట్ తీసుకువచ్చారు. డీఎస్సీ ద్వారా 16 వేల ఉద్యోగాలు కల్పించడం జరుగుతోంది. గుజరాత్ తర్వాత ఏపీలోనే రిలయన్స్ అత్యధికంగా లక్ష కోట్ల పెట్టుబడి పెడుతోంది. తద్వార గ్రామీణ ప్రాంతాల్లో యువతకు ఉపాధి లభిస్తుంది. నిరుపయోగ భూమిని ఉపయోగంలోకి తీసుకు రావడం జరుగుతుంది. కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ కనిగిరి ప్రాంతంలో సీబీజీ ప్లాంట్‌ను పెట్టాలని రిలయన్స్ సంస్థను మంత్రి లోకేష్ కోరారు. అడక్కుండానే మాకు వరం ఇచ్చారు. లోకేష్ కాబోయే ముఖ్యమంత్రి. ఇలాంటి సంబరం చేసుకుంటామని ఊహించలేదు. యువగళం పాదయాత్రలో ప్రజలు విశేష ఆదరణ చూపారు. దానిని గుర్తుపెట్టుకుని సీబీజీ ప్లాంట్ ను మా ప్రాంతానికి తీసుకువచ్చినందుకు ధన్యవాదాలు. రిలయన్స్ వారికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు. ఈ వెనుకబడిన ప్రాంతాన్ని గుర్తుపెట్టుకోవాలని కోరుతున్నామన్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ పీఎంఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయినందుకు సంతోషంగా ఉంది. ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేయడం గౌరవంగా భావిస్తున్నాం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఏపీ అభివృద్ధి పథంలో ముందుకెళ్తోంది. ఏపీ ఉజ్వల భవిష్యత్ కోసం మంత్రి నారా లోకేష్ గారు కృషిచేస్తున్నారు. గ్యాస్ ఉత్పత్తి కోసం కాకినాడలో ఇటీవల రిలయన్స్ సంస్థ రూ.40వేల కోట్ల పెట్టుబడి పెట్టడం జరిగింది. దేశ ఇంధన భద్రత కోసం సీబీజీ ప్లాంట్ల నిర్మాణం మరో ముందడుగు. ఏపీ వ్యాప్తంగా 500 సీబీజీ ప్లాంట్లను నెలకొల్పుతామన్నారు. రిలయన్స్ బయోఎనర్జీ సీఈవో హరీంద్ర కే త్రిపాఠి మాట్లాడుతూ ఇది మనందరం గర్వించాల్సిన విషయం. బయో ఫ్యూయల్ ఎకానమీలో ఇదొక మైలు రాయిగా నిలుస్తుందన్నారు. గత పదేళ్లలో బయో ఫ్యూయల్ మార్కెట్ శరవేగంగా వృద్ధి చెందుతోంది. ఇప్పుడు 25 లక్షల కోట్లకు చేరుకుంది. గుజరాత్ తర్వాత ఏపీలోనే రిలయన్స్ అత్యధికంగా లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టడం జరుగుతోంది. ఏపీలో పారిశ్రామిక అనుకూల వాతావరణం ఉంది. వచ్చే రెండేళ్లలో (తరువాయి 4లో...)





# నేడు సీబీజీ... రేపు ఇండో సోల్... తరువాత బీపీసీఎల్...!

**లోకేష్ పాదయాత్రలో చెప్పారు... 9 నెలల్లో చేశారు**
**వెనుకబడిన ప్రకాశం జిల్లాకు**
**రూ.1.50 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు**
**కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుంది**
**రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఏప్రిల్ 2)

లోకేష్ పాదయాత్ర సందర్భంగా వెనుకబడిన ప్రకాశం జిల్లాకు ఏదో ఒకటి చేయాలని ఇచ్చిన మాటకు కట్టుబడి... అధికారంలోకి వచ్చిన కేవలం 9 నెలల్లోనే రూ. 650 కోట్లతో రిలయన్స్ సీబీజీ ప్లాంట్‌ను కనిగిరికి తెచ్చారని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా కనిగిరిలో రిలయన్స్ (తరువాయి 4లో...)



# ఐదేళ్ల చిన్నారి పై మానవత్వం చాటుకున్న బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఏప్రిల్ 2)



బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ఐదేళ్ల చిన్నారి పట్ల మానవత చాటుకున్నారు. ఉదారతతో దత్తత తీసుకొని, నేటి నుండి ఆ చిన్నారి మొత్తం బాధ్యతను తీసుకుంటున్నానని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ప్రకటించారు. మానవత్వం పరిమళించి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తీసుకున్న ఈ నిర్ణయం పై సర్వత్రా హర్షం వ్యక్తం మయింది. ఆదరించే వారు లేరు.. కుటుంబ సభ్యుల ప్రోత్సాహం లేదు..చిన్నా భిన్నమైన ఆ కుటుంబంలో ఐదేళ్ల చిన్నారి పరిస్థితిని చూసి చలించి పోయారు బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ. ఈ పాపను తాను దత్తత తీసుకుంటే ఎలా ఉంటుందనే విషయాన్ని ఆవిష్కృతం చేసి అక్కడికక్కడే తన ఆలోచనను అమలు చేసేశారు. మానవత్వం పరిమళించి ఎమ్మెల్యే తీసుకున్న ఈ నిర్ణయంతో ఆ ప్రాంత ప్రజలు చేతులు జోడించి నరేంద్ర వర్మ ఉదారతపై ప్రశంసల వర్షం కురిపించారు. మన వార్డు.మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా బాపట్ల పట్టణంలోని ఒకటో వార్డు బేతని కాలనీలో పర్యటించిన నరేంద్ర వర్మ ఓ కుటుంబాన్ని పలకరించిన నేపథ్యంలో ఆ చిన్నారి కుటుంబ పరిస్థితి పై స్పందించారు. ఆ చిన్నారికి కొండంత అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. చాలాసేపు ఆ పాపతో ముచ్చటించారు. ఆ పాపతో మాట్లాడించారు.ఆ పాప కుటుంబ పరిస్థితి విన్న తర్వాత నరేంద్ర వర్మ ఆవేదన చెందారు. ఐదేళ్ల మేఘ శ్రీ తోపాటు మరో ఆరేళ్ల అన్నయ్య నాయనమ్మ సమక్షంలో ఉంటున్నారు. ఈ ఇద్దరు పిల్లల్ని కన్నతల్లి సత్తెనపల్లిలో అమ్మేసింది. విషయం తెలిసిన నాయనమ్మ అక్కడికి వెళ్లి పిల్లల్ని విడిపించుకుంది. ఇది జరిగిన తర్వాత ఆ కన్న తల్లి పిల్లల్ని వదిలించుకొని వెళ్ళిపోయింది. తీవ్రమైన ఇబ్బందుల్లో ఆర్థిక పరిస్థితి సతమతమవుతున్న తరుణంలో నరేంద్రవర్మ తీసుకున్న నిర్ణయంతో ఇప్పుడు ఆ కుటుంబంలో సంతోషం వ్యక్తం అవుతుంది. చిన్నారి మేఘ శ్రీ కి ఇప్పుడు కొండంత అండ లభించింది. జీవితానికి భద్రత లభించింది. కుటుంబానికి భరోసా దక్కింది. ఇవేమీ ఆ చిన్నారికి తెలియదు. ఒక చిన్న హృదయానికి ఒక పెద్ద మనసు ఆదుకుంది. హృదయానికి హత్తుకుంది. ఇప్పుడు ఆ పెద్ద మనసుకు చేతులు జోడించి ప్రజానీకం నమస్కరిస్తోంది. ఎమ్మెల్యే నరేంద్ర వర్మ దత్తత పుత్రికగా ఆ చిన్నారి ఇప్పుడు అడుగు ముందుకేసింది.

# రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలి

**వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం**
**పామూరు సర్కిల్ కార్యాలయంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన**
**ఎస్పీ ఏ ఆర్ దామోదర్**

(షణ్ముఖ వెలుగు, కనిగిరి ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 2)




పామూరు సర్కిల్ కార్యాలయం, స్టేషన్‌ను బుధవారం సాయంత్రం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు, పోలీస్ క్వార్టర్స్, పోలీసు స్టేషన్ పరిధిలోని పరిసరాలను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. పెండింగ్ కేసులు త్వరగా విచారించి పరిష్కరించాలన్నారు. రికార్డులు అప్ డేట్ చేసుకోవాలని ఆదేశించారు. సిబ్బందితో మాట్లాడి వారికి కేటాయించిన విధుల గురించి తెలుసుకొని, పనితీరు ఇంకా మెరుగు పరుచుకోవాలని సూచించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా రోడ్డు భద్రతా మరియు ట్రాఫిక్ నియమాలపై పామూరు నగరంలోని ఆటో డ్రైవర్స్ మరియు యజమానులకు బుధవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో జిల్లా ఎస్పీ గారు అవగాహన కల్పించి వారికి పలు సూచనలు చేశారు. ఆటో డ్రైవర్ల ట్రాఫిక్ పరమైన సమస్యలు, అదేవిధంగా ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. ఆటో డ్రైవర్లు రోడ్డు సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్ (తరువాయి 4లో...)

# 20 లక్షల ఉద్యోగాల కల్పనే కూటమి లక్ష్యం




ఈ ప్రాంత రూపురేఖలు మారనున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, ఏపి టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, ఏపి మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్, దర్శి, యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌ఛార్జిలు గొట్టిపాటి లక్ష్మి, గూడూరి ఎరిక్షన్‌బాబు, సీఎస్ విజయానంద్, ట్రాన్స్ కో జేఎండీ కీర్తి చేకూరి, రిలయన్స్ సంస్థ ప్రతినిధులు పీఎంఎస్ ప్రసాద్, మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.



## నేడు సీబీజీ... రేపు ఇండో సోల్... తరువాత బీపీసీఎల్...!

సీబీజీ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్‌తో కలిసి పాల్గొన్న ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు వంటి వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఆర్థిక, కులాల మధ్య అసమానతలు తొలగాలనే పీ4 వంటి కార్యక్రమాలు తీసుకు వస్తున్నారని వివరించారు. అందరూ సమానంగా జీవించాలనేదే సీఎం చంద్రబాబు ఆశయమన్నారు. ఒక్క అవకాశం ఇచ్చినందుకు రాష్ట్రం 20 సంవత్సరాలు వెనక్కి పోయిన విషయాన్ని ప్రజలందరూ గమనించాలని మంత్రి గొట్టిపాటి కోరారు. 9 నెలల్లోనే ఇంత అభివృద్ధి జరిగితే... ఐదేళ్లలో ఎంత అభివృద్ధి జరుగుతుందో మాటల్లో చెప్పాల్సిన పని లేదని, ప్రజలే చూస్తారని స్పష్టం చేశారు. అడవి లాంటి ప్రాంతాల్లో రైతుల మేలుకోరి రిలయన్స్ సీబీజీ ప్లాంట్ ఏర్పాటు చేయడం కూటమి ప్రభుత్వం వల్లే అవుతుందన్నారు. రాబోయే ఐదేళ్లలో ప్రజా మద్ధతు కావాలని కోరిన మంత్రి గొట్టిపాటి నేడు సీబీజీ ప్లాంట్ ఏర్పాటు చేసినట్లుగానే కందుకూరు నియోజకవర్గ పరిధిలో త్వరలో రూ.50 వేల కోట్లతో ఇండోసోల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని, అనంతరం రూ.లక్ష కోట్ల పెట్టుబడితో బీపీసీఎల్ ప్లాంట్ కూడా ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. 20 లక్షల ఉద్యోగాల హామీ అమలు దిశగా అనేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రకాశం జిల్లా బంజరు భూముల్లో ప్లాంట్ల నిర్మాణంతో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. అదే విధంగా ప్రైవేటు భూములకు రూ.31 వేలు, ప్రభుత్వ భూములకు రూ.15 వేలు కౌలును రిలయన్స్ సంస్థ చెల్లిస్తుందన్నారు. గత ప్రభుత్వం పెట్టుబడిదారులను, సోలార్ ప్లాంట్ల నిర్మాణదారులను భయభ్రాంతులకు గురి చేసి రాష్ట్రం నుంచి తరిమి కొట్టిందని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని వివరించారు. డిఎస్సీ ద్వారా త్వరలోనే 16 వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తామని మంత్రి ప్రకటించారు. అదే విధంగా తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను త్వరలోనే అమలు చేస్తామని తెలిపారు. భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకుని బాటలు వేసే నాయకుడే సీఎం చంద్రబాబు అని... హత్యలు, మానభంగాలు చేసే వాళ్లు కూడా సీఎం చంద్రబాబును విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని మంత్రి గొట్టిపాటి ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్, సీఎస్ విజయానంద్, ట్రాన్స్ కో జేఎండీ కీర్తి చేకూరి, రిలయన్స్ సంస్థ ప్రతినిధులు పీఎంఎస్ ప్రసాద్, మాధవరావు, హరింద్ర కే త్రిపాఠి, కూటమి నేతలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలి












అవగాహనతో ఉండి రోడ్డు ట్రాఫిక్ సంజ్ఞలను పాటించాలన్నారు. ప్రాణం ఎంతో విలువైనదని, మన మీద కుటుంబం ఆధారపడి ఉంటుందని దృష్టిలో ఉంచుకొని ప్రతీ ఆటో డ్రైవరు రహదారి భద్రత నియమాలు పాటించాలి. రహదారి భద్రత మనందరి భాద్యత అని, రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుశాఖకు సహకరించాలని కోరారు. డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోయినా, ఆటోల్లో ప్రయాణించే మహిళలు, పిల్లలు పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా లేదా ఇతర చట్టవ్యతిరేక, అసాంఘిక పనులకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతూ ఎక్కువ మంది తలకు గాయం కావడం వల్లే చనిపోతున్నారని, వాటి వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, హెల్మెట్ ధారణతో ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని, కావున ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారికి రక్షణ కవచంలా హెల్మెట్ ఉంటుందని, తల్లి జన్మనిస్తే హెల్మెట్ పునర్జన్మనిస్తుందన్నారు. హెల్మెట్ ధరించటం ద్వారా మీ భద్రత మరియు మీ కుటుంబం యొక్క ఆనందం గురించి ఆలోచించాలన్నారు. వారి కుటుంబసభ్యులు బైక్ మీద వెళ్లేటప్పుడు రహదారి భద్రత నియమాలు పాటిస్తూ తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకొని వెళ్ళమని చెప్పాలని జిల్లా ఎస్పీ సూచించారు. మాదకద్రవ్యాల మత్తులో జీవితాలు పాడుచేసుకోవద్దని, డ్రగ్స్, గంజాయి మరియు తదితర మాదకద్రవ్యాలకు బానిసలై కొంత మంది యువత తమ భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని, క్రికెట్ బెట్టింగ్, సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహనా కలిగి ఉండాలన్నారు. శక్తి యాప్ గురించి తెలియచేయాలని, గ్రామాలలో సిసి కెమెరాల యొక్క ప్రాముఖ్యత గురించి ఏర్పాటు చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. వేసవి కాలం ఆరంభమై ఎండలు విపరీతంగా పెరుగుతున్న తరుణంలో పాదచారులు, పట్టణ ప్రజలు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారుల దాహం తీర్చేందుకు పామూరు పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ప్రకాశం జిల్లా ఎస్పీ ప్రారంభించారు. అదే విధంగా శక్తి టీం, బ్లూ కోట్స్‌కు ద్విచక్ర వాహనములను జిల్లా ఎస్పీ ప్రారంభించారు. పామూరు గోల్డ్ మర్చంట్ అసోషియషన్, కాలేజీ యాజమాన్యం, హాస్పిటల్ వారు సీసీ కెమెరాలను పామూరు పట్టణంలో ఏర్పాటు చేయుటకు అందచేశారు. పోలీస్ సిబ్బందికి విజయ్ మొబైల్ షాప్ వారు హెల్మెట్ లను అందచేశారు. జిల్లా ఎస్పీ వారిని ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా ఎస్పీ వెంట కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఎస్‌బి ఇన్స్‌పెక్టర్ కె వి రాఘవేంద్ర, పామూరు సీఐ భీమా నాయక్, పామూరు, సియస్‌పురం ఎస్‌ఐలు కిషోర్, సుమన్, సిబ్బంది ఉన్నారు.

## ప్రభుత్వ న్యాయవాదిగా షేక్ షబ్బీర్ నియామకం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 2)
పొదిలి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ప్రభుత్వ న్యాయవాదిగా షేక్ షబ్బీర్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియా నుంచి ఆయన బుధవారం నియామక పత్రం అందుకున్నారు. సుమారు 25 ఏళ్లుగా న్యాయవాది గా సేవలందిస్తున్నారు. ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు జిల్లాలో అందరికీ సుపరిచితులైన షబ్బీర్ ప్రభుత్వ న్యాయవాదిగా నియామకం కావడం పట్ల పలువురు న్యాయవాదులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు అభినందనలు తెలిపారు. మూడేళ్లపాటు ఆయన ప్రభుత్వ న్యాయవాదిగా సేవలు అందించనున్నారు. ఇప్పటివరకు పొదిలి ప్రభుత్వ న్యాయవాదిగా ధర్నాసి రామారావు కొనసాగుతున్నారు. ప్రభుత్వ న్యాయవాదిగా నియమితులయ్యేందుకు సహకరించిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి, పొదిలి మండల, పట్టణ టిడిపి నాయకులకు షబ్బీర్ కృతజ్ఞతలు తెలిపారు.

# గుంటూరు మిర్చి రైతులకు న్యాయం చేయాలి

### పార్లమెంటులో వైసీపీ ఎంపీ మద్దిల గురుమూర్తి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 2)



గుంటూరు మిర్చి రైతులు ఎదుర్కొంటున్న సంక్షోభం, ముఖ్యంగా దిగుబడులు తగ్గిపోవడం, సాగు వ్యయాలు పెరగడం, మార్కెట్ ధరలు భారీగా పడిపోవడం వంటి సమస్యలు రైతుల జీవనోపాధిపై తీవ్రమైన ప్రభావం చూపుతున్న నేపథ్యంలో వైసీపీ తిరుపతి ఎంపి గురుమూర్తి బుధవారం పార్లమెంటులో ప్రత్యేక ప్రస్తావన 377 ద్వారా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. గుంటూరు జిల్లా ప్రపంచ ప్రఖ్యాత మిరప రకాలైన తేజ, బ్యాడ్గి, డిడి బెస్ట్ వంటి మిరప ఉత్పత్తికి ప్రసిద్ధి చెందిందన్నారు. అయితే, ప్రస్తుతం మిరప రైతులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని తెలిపారు. మిర్చి సాగుకి పెట్టుబడులు భారీగా పెరిగి ఎకరానికి రూ.2.5 లక్షలకు చేరుకున్నాయని తెలిపారు. కాగా గతేడాది క్వింటాల్‌కు రూ.22 వేలు ఉన్న మిర్చి ధర ఇప్పుడు రూ.10 వేల కంటే తకువకు పడిపోయిందని ఆవేధన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి మద్దతు లేకపోవడంతో రైతులు ఎకరానికి రూ.50 నుంచి 60 వేల వరకు నష్టపోతున్నారని పేర్కొన్నారు. గుంటూరు మిర్చి యార్డు, సత్తెనపల్లి రోడ్డులో పెద్ద సంఖ్యలో రైతులు ధర్నా చేస్తున్న విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. రైతులకు సరైన మద్దతు ధర దక్కకుండా ధరలు పతనమయ్యేలా దళారీలు రాష్ట్ర ప్రభుత్వంతో చేతులు కలిపినట్లు ఆరోపణలు ఉన్న విషయాన్ని సభలో ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం మార్కెట్ ఇన్టర్వెన్షన్ స్కీమ్ ద్వారా సహాయం అందిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఆ నిధులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాల వల్ల రైతుల చేతికి చేరని విషయాన్ని ఎత్తి చూపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలవాల్సిన సమయంలో, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం బదులుగా ప్రతిపక్షంపై విమర్శలు చేయడానికే పరిమితం అవుతోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తక్షణం స్పందించి మిర్చి క్వింటాల్‌కు రూ.18 వేల చొప్పున కొనుగోలు చేసేలా చర్యలు తీఊకోవాలని , రైతులకు న్యాయం చేయాలని కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రిని కోరారు. మిర్చి రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# సిపిఎస్, జిపిఎస్‌లను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

### ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఫ్యాప్టో

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 2)



11వ పీఆర్సీ గడువు ముగిసిన 21 నెలలయినా 12వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయక పోవటం వల్ల రాష్ట్రంలోని ఉద్యోగ ,ఉపాధ్యాయ, పెన్షనలలో ఆందోళన నెలకొందని, గత ప్రభుత్వం కాలయాపన చేసిన దరిమిలా ఉద్యోగ ఉపాధ్యాయ పెన్ష నర్లు ఈ ప్రభుత్వ పట్టించుకోక పోవడాన్ని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఫ్యాప్టో ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద భారీ ఎత్తున నిరసన కార్యక్రమానికి దిగారు. అన్ని ఉపాధ్యాయ సంఘాల ఉపాధ్యాయులు, పెన్షనర్లు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ సిపిఎస్, జిపిఎస్‌లను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం మెమో నెంబర్ 57 ద్వారా పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని, 12వ పిఆర్సి కమిషన్ నియమించాలని, ఈ లోగా 30% మధ్యంతర భృతి ఇవ్వాలని, మూడు కొత్త పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 11వ పీఆర్సీ బకాయిలను, డీఏ బకాయిలను సరెండర్ లీవ్ బకాయిలను రిటైర్మెంట్ బెనిఫిట్స్ తక్షణమే చెల్లించాలని కోరారు. 70 ఏళ్లు దాటిన పెన్షనర్లకు 10 శాతం, 75 సంవత్సరాలు 75, 8ఓ నిండిన పెన్షన్లకు 15% అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ అమలు చేయాలని, పంచాయతీరాజ్ యాజమాన్యంలో కారుణ్య నియామకాలు తక్షణమే చేపట్టాలని,కలెక్టర్ పూల్ ద్వారా వెంటనే పోస్టింగ్లు ఇవ్వాలని కోరారు. ఆంగ్ల మాధ్యమంతో పాటు తెలుగు మాధ్యమాన్ని కూడా సమాంతరంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఎల్ సాయి శ్రీనివాస్, సెక్రటరీ ఎన్. చిరంజీవి, కోచ్ చైర్మన్ కె నరహరి, కో చైర్మన్‌లు బి మనోజ్ కుమార్, చందు వెంకటేశ్వర్లు, బికే ప్రకాష్, డిప్యూటీ సెక్రటరీ జనరల్ ఎం వెంకటేశ్వర్లు, డిప్యూటీ సెక్రెటరీ జనరల్ కే భానుమూర్తి, బి. శ్రీనివాసరావు, చింతల సుబ్బారావు, ఎమ్మెస్ ఇమామ్ భాష, డి మధుసూదన్‌రావు, రాష్ట్ర నాయకులు మంజుల, పర్రె వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

# నేలటూరు ఫిషింగ్ జెట్టీ నిర్మాణ పనులు త్వరలోనే పూర్తి చేయిస్తాం

మరో జెట్టీ నిర్మాణంకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు
ముత్తుకూరు పంచాయతీని దత్తత తీసుకున్న
అదానీ కృష్ణపట్నం పోర్టు కంపెనీకి ధన్యవాదాలు
రూ.1.30 కోట్ల సీఎస్ఆర్ నిధులతో ఆరోగ్య కేంద్రాలకు
పరికరాలు అందిస్తున్న ఎస్ఈఐఎల్ కంపెనీకి అభినందనలు
అన్ని కంపెనీలు తమ సీఎస్ఆర్ నిధుల్లో 80 శాతం
సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలకు ఖర్చుపెట్టాలి
కృష్ణపట్నం పోర్టు ప్రతినిధులతో కలిసి పరిశీలించిన
సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి









**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 2)**

కృష్ణపట్నం రేవు ద్వారా గతంలో ఈ ప్రాంత మత్స్యకారులు చేపల వేట సాగించేవారు. ఓ వైపు పోర్టు, మరోవైపు థర్మల్ పవర్ ప్రాజెక్టుల ఏర్పాటుతో మత్స్యకారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అదానీ కృష్ణపట్నం పోర్టు కంపెనీ ఇచ్చిన హామీ మేరకు రూ.17 కోట్లతో ఫిషింగ్ జెట్టీ నిర్మాణం చేపట్టారని, ఏపీ మారిటైం బోర్డుతో చేసుకున్న ఒప్పందం మేరకు 300 మీటర్ల బ్రేక్ వాటర్ సామర్థ్యంతో 180 మీటర్ల పొడవైన జెట్టీ నిర్మాణం జరుగుతోందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా జెట్టీ నిర్మాణం పూర్తి కావడానికి మరో రూ.15 కోట్లు అవసరమవుతుంది..దానిని ఏపీ మారిటైం బోర్డు భరిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మరో 10 రోజుల్లో ఆర్ అండ్ బీ, ఓడరేవుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యతో పాటు ఉన్నతాధికారులందరినీ ఇక్కడికి తీసుకొస్తామన్నారు. ఎన్నికల ముందు నుంచి ఆగిపోయిన జెట్టీ నిర్మాణ పనులను పూర్తి చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న జెట్టీ ఒక్క నేలటూరు పంచాయతీ మత్స్యకారులకు మాత్రమే ఉపయోగపడుతుందని, మిగిలిన గ్రామాల వారి కోసం ఎదురుగా మరో జెట్టీ నిర్మించాలనే డిమాండ్ వచ్చిందన్నారు. చిల్లకూరు, వాకాడు, ముత్తుకూరు, తోటపల్లిగూడూరు మండలాల మత్స్యకారులతో పాటు కొడవలూరు, విడవలూరు మండలాలకు సంబంధించిన మత్స్యకారులకు ఉఫయోగపడేలా మరో జెట్టీ నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. వేలాది కుటుంబాలు తమకు తాతముత్తాలు ఇచ్చిన భూములు, ఆస్తులను ప్రాజెక్టుల నిర్మాణం కోసం అప్పగించి నిర్వాసితులయ్యారు. భూములను కోల్పోవడమే గాక కాలుష్యం బారిన పడుతున్నారు. నేలటూరు పునవాస కాలనీల నిర్మాణాలు గత ఐదేళ్లలో నిలిచిపోయాయి. టీడీపీ కూటమి ప్రభుత్వం రాగానే మళ్లీ పనులు మొదలుపెట్టామన్నారు. అదానీ కృష్ణపట్నం పోర్టు, ఎస్ఈఐఎల్ కంపెనీ, ఏపీ జెన్ కోలు ఈ ప్రాంతానికి వచ్చాయని సంతోషించాలో, ఈ ప్రాంత ప్రజలు కష్టాలు పడుతున్నారని బాధపడాలో తెలియని పరిస్థితిలో ఉన్నామన్నారు. 18 వేల మంది జనాభా కలిగిన ముత్తుకూరు మేజర్ పంచాయతీని దత్తత తీసుకున్న అదానీ కృష్ణపట్నం పోర్టు కంపెనీకి అభినందనలు తెలిపారు. అలాగే అదానీ మంచి మనస్సుతో పోర్టులో కంటైనర్ టెర్మినల్ పునరుద్ధరించాలని కోరుతున్నామన్నారు. వ్యవసాయ ఉత్పత్తులు, రొయ్యలు, చేపలతో పాటు ఇతర ఉత్పత్తులు, పరికరాల ఎగుమతులు, దిగుమతులకు పోర్టు ద్వారా అవకాశం కల్పించాలని విన్నవిస్తున్నామన్నారు. ఎస్ఈఐఎల్ కంపెనీ సర్వేపల్లి నియోజకవర్గంలోని ఆస్పత్రులకు రూ.1.30 కోట్ల సీఎస్ఆర్ నిధులతో వివిధ రకాల పరికరాలు అందజేస్తుండటం ఆనందదాయకమన్నారు. రెండు మూడు రోజుల్లోనే ఆరోగ్య కేంద్రాలకు ఆ పరికరాలు అప్పగించనున్నారన్నారు. ఆయా కంపెనీలు తమ సీఎస్ఆర్ నిధుల్లో 80 శాతాన్ని ఈ ప్రాంత ప్రజల కోసం ఖర్చు చేయాలని విజప్తి చేస్తున్నామన్నారు.

# ఏపీలో కూడా సన్నబియ్యాన్ని అందించాలి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 2)**

తెలంగాణ రాష్ట్రంలో ఇస్తున్న సన్నబియ్యంని ఆంధ్రప్రదేశ్ లో కూడా పేద ప్రజలకు అందించాలని కొండపి మండలం ముప్పవరం గ్రామానికి చెందిన ఒక సామాన్యుడు డి. నరసింహరాజు నగరంలోని కలెక్టర్ ఆఫీస్ వద్ద నిరసనకు దిగారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కరోనా ముందు రాష్ట్ర



ప్రభుత్వం ఒకటవ తారీఖు నుంచి 16వ తారీకు వరకు కోటబియ్యాన్ని విడుదల చేసేదని 16వ తేదీ నుండి 30 వ తారీకు లోపు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేటాయించిన బియ్యాన్ని సరఫరా చేసి రెండు విడుదలగా అందించేవారని అన్నారు. అయితే గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకొన్న నిర్ణయాల వలన ఆగిపోయాయి అని, ప్రస్తుత కూటమీ ప్రభుత్వం చెబుతుందని, డబుల్ ఇంజన్ సర్కారులు ప్రధానమంత్రిని ఒప్పించి పేదలకు బియ్యాన్ని ఇప్పించే బాధ్యత ముఖ్యమంత్రి పై ఉంది అని అన్నారు. పేదలకు బియ్యాన్ని ఇప్పించకుండా బి ఫోర్లు అనే పేరుతో సర్వేలు చేసి పేదలు పై భారాలు మోపేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని వెంటనే రెండుసార్లు పేదలకు నాణ్యమైన బియ్యాన్ని ఇవ్వాలని అన్నారు. దీని పై అనేకమార్లు స్పందనలో కూడా అర్జీ ఇవ్వటం జరిగింది అని తెలిపారు.

# ఒంగోలులో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు పై మాగుంట ప్రశ్న

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 2)**



ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో కర్మాగారాలలో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికుల కోసం అన్ని వసతులతో ఈ.ఎస్.ఐ. వైద్యశాలను ఒంగోలులో ఏర్పాటు చేయుటకు ప్రభుత్వ ప్రణాళిక గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఆయన అడిగిన ప్రశ్నకు కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి, సుశ్రి శోభ కరండ్లాజే సమాధానమిచ్చారు. ఒంగోలు జిల్లా కేంద్రంలో 30 పడకల ఇఎస్ఐ వైద్యశాల ఏర్పాటు చేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలను ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్‌కు పంపిందని, నిబంధనల ప్రకారం, ప్రతిపాదించిన ప్రదేశంలో 30 పడకలు, 100 పడకల ఇఎస్ఐ వైద్యశాల ఏర్పాటుకు 25 కి.మీ వ్యాసార్ధంలో వరుసగా కనీసం 20,000, 50,000 ప్రస్తుత భీమా చేయబడిన జనాభా, ఐదేళ్ల తర్వాత భవిష్యత్ భీమా జనాభా కలిగి ఉండాలని తెలిపారు. ప్రస్తుతం 25 కి.మీ. వ్యాసార్ధంలో భీమా చేయబడిన ఒంగోలు జనాభా 27,263 వుందని, ఐదు సంవత్సరాల తర్వాత భవిష్యత్ భీమా జనాభా 38,234 ఉంటుందని కేంద్ర మంత్రి తెలిపారు.

# ఇంటర్మీడియట్ అడ్మిషన్స్‌కు స్పెషల్ డ్రైవ్

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 2)**

మండల కేంద్రమైన ఉలవపాడు జీవిఎస్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల, సిబ్బంది బుధవారం జూనియర్ ఇంటర్మీడియట్ అడ్మిషన్స్ కోసం అడ్మిషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వున్న వసతులను 10 వ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు వివరించారు. ప్రభుత్వం ఉచిత పాఠ్య, నోటు పుస్తకాలు, బ్యాగ్స్, మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. స్టడీ హావర్స్, ఐఎఫ్‌పీ ప్యానెల్స్ ద్వారా విద్యా బోధన, సైన్స్ విద్యార్థుల కు మంచి ల్యాబ్స్ అందుబాటులో ఉన్నట్లు, ఆర్ట్స్ విద్యార్థులకు, సైన్స్ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ క్లాసులు నిర్వహణ, స్పోర్ట్స్ నందు శిక్షణ, ఎన్ఎస్ఎస్ జాతీయ సేవా పథకం ద్వారా సర్టిఫికెట్ అందిస్తున్నట్లు, క్లాసు పుస్తకాలతో పాటు పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు కలిగిన అత్యుత్తమ లైబ్రరీ, విద్యార్థులకు మినరల్ వాటర్, విద్యార్థినీ, విద్యార్థులకు వేరు వేరు టాయిలెట్ సదుపాయం ఉన్నట్లు, అన్నిటికీ మించి ఎన్నో సంవత్సరాల అనుభవం కలిగిన అధ్యాపక సిబ్బంది ద్వారా అత్యుత్తమ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కే. శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులను ఉలవపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని తెలిపారు. కళాశాలలో ఈ సంవత్సరం ఎంపీసీ ఇంగ్లీష్ , తెలుగు మీడియం, బైపీసీ ఇంగ్లీష్ , తెలుగు మీడియం, సీఈసీ తెలుగు మీడియం, హెచ్ఈసి తెలుగు మీడియం కోర్సులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఎన్‌సీఈఆర్టీ సిలబస్ ప్రాతిపదికన విద్యార్థులు ఈ గ్రూపలలో వివిధ సబ్జెక్టుల ఆప్షన్ ఎంచుకునే అవకాశం కూడా ఉన్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. వివరాలకు కళాశాల నందు సంప్రదించాలని ఈ నెల 7వ తేదీ నుంచి జూనియర్ ఇంటర్మీడియట్ అడ్మిషన్స్ జరుగుతాయని తెలిపారు.





# నేటి మెగా జాబ్ మేళాను సద్వినియోగపర్చుకోండి

ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఏప్రిల్ 2)**

స్థానిక ఎస్‌కేబీఆర్ డిగ్రీ కళాశాల నందు గురువారం ఉదయం 9 గంటలకు నిర్వహించే మెగా జాబ్‌మేళాను నియోజకవర్గ యువత సద్వినియోగపర్చుకోవాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి బుధవారం ఓ ప్రకటనలో సూచించారు. అంతర్జాతీయ వ్యాపార దిగ్గజం అమరరాజా కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళాలో పెద్ద సంఖ్యలో యువత పాల్గొని, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆయన కోరారు. గ్రోత్ కారిడార్‌లో ఆపరేటర్లు, అప్రెంటీస్ షిప్ ట్రైనీ ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటీఐ కనీస విద్యా అర్హతలు ఉంటే చాలు అని ఆయన పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు ముందుగా స్టైఫండ్ కింద రూ 12 నుంచి రూ. 15 వేలు, భోజన వసతి ఉంటుందన్నారు. ట్రైనింగ్ పీరియడ్ పూర్తయిన అనంతరం నెలకు రూ. 22 వేల జీతంతో కేరియర్ ప్రారంభమవుతోందని వెల్లడించారు. యువత తప్పనిసరిగా ఈ సదావకాశాన్ని సద్వినియోగపర్చుకోని,ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆయన కోరారు.

# పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలి

కందుకూరు పట్టణంలో భారీ నిరసన ర్యాలీ
ఆర్డీవో కార్యాలయ ఏవోకు వినతి పత్రం
ప్రవీణ్ మృతి పై సమగ్ర విచారణ జరిపి
వాస్తవాలు ప్రజలకు వివరించాలి
గోనుగుంట తిమోతి డిమాండ్




**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 2)**

పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర విశారణ జరిపించాలని క్రైస్తవులు పాస్టర్లు కందుకూరులో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణ పరిధిలోని పామూరు రహదారి మలుపు వద్ద గోనుగుంట తిమోతి ఆధ్వర్యంలో ప్రారంభమైంది ఈ ర్యాలీ పట్టణంలో పామూరు రహదారి పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకుంది అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని ఏవోకు వినతిపత్రం అందజేశారు. అనంతరం తిమోతి ప్రభాకర్ ఆంటోనీ బాబులు మాట్లాడుతూ ప్రవీణ్ మృతికి ముందు కొంతమంది వ్యక్తులు చంపేస్తామని బెదిరించారని, ఆ అంశాలను పరిగణలోకి తీసుకొని ఈ మృతి పై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం పోలీస్ శాఖ అధికారులపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ క్రైస్తవ సంఘాల నాయకులు పాస్టర్లు జకరయ్య, పి తిమోతి, జి మాథ్యూ, ఎన్ నాటియల్, బి జాన్ తదితరులు పాల్గొన్నారు.

# కేసులకు భయపడి వెనక్కి తగ్గే రకం కాదు నేను

ఎప్పటికీ అధినేత జగన్‌తోనే ఉంటా
నేను అప్రూవర్‌గా మారినట్లు
కొన్ని ఎల్లో చానెల్స్‌లో దుష్ప్రచారం చేస్తున్నారు
మాజీ మంత్రి కాకాణి పై నమోదైన మైనింగ్ కేసులో ఏ1
వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పెర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డి




**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 2)**

మాజీ మంత్రి కాకాని మీద నమోదైన అక్రమ కేసులో నన్ను ఏ1 గా చేర్చారు. ఫిబ్రవరి 16న నన్ను నిందితుడిగా చేర్చితే 24వ తేదీ నాకు బెయిల్ వచ్చింది. రస్తుం మైన్స్ మీద మైనింగ్ అధికారులకే క్లారిటీ లేదు. ఈ కేసులో ఉన్న వాకాటి శివారెడ్డి, వాకాటి శ్రీనివాసులకి మైనింగ్ డీడీ షోకాజ్ నోటీసులు ఇచ్చాడు. 7కోట్ల 56 లక్షల పెనాల్టీ వేశారు. ప్రస్తుత మైనింగ్ డీడీ బాలాజీ నాయక్ నా పేరు కూడా చేర్చి.. నా మీద పోలీసులకు ఫిర్యాదు చేసాడు. ఓనర్ కూడా లేని మైన్స్‌లో అక్రమాలు జరిగాయని మాపై కేసు పెట్టడం దారుణమన్నారు.

# ముగ్గురు జూనియర్ అసిస్టెంట్లకు ఉద్యోగోన్నతి




**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 2)**
నెల్లూరు నగర పాలక సంస్థలో జూనియర్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్న సివిఎస్ కిరణ్, టి రవి కుమార్, ఎల్పి వర ప్రసాద్‌లకు సీనియర్ అసిస్టెంట్లుగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ కమిషనర్ సూర్య తేజ బుధవారం ఉత్తర్వులను జారీ చేశారు.

# పరిపాలన సౌలభ్యం కోసం సూపరింటెండెంట్‌ల బదిలీలు

## కమిషనర్ సూర్య తేజ



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 2)**
నెల్లూరు నగర పాలక సంస్థ పరిపాలన సౌలభ్యం కోసం, వివిధ విభాగాల పనితీరును క్రమబద్ధీకరించడానికి పలువురు సూపరింటెండెంట్‌లను బదిలీలను చేపట్టినట్టు కమిషనర్ సూర్య తేజ బుధవారం ఉత్తర్వులను జారీ చేశారు. వి. పద్మావతి సూపరింటెండెంట్‌ను ఇంజనీరింగ్ సెక్షన్ నుంచి ఎలక్షన్ విభాగానికి, ఎవి సులోచన సూపరింటెండెంట్‌ను పబ్లిక్ హెల్త్ విభాగం, ఇంచార్జ్ సూపరింటెండెంట్ మెప్మా నుంచి రెవెన్యూ విభాగానికి, కె పద్మ సూపరింటెండెంట్‌ను టౌన్ ప్లానింగ్ విభాగం నుంచి హౌసింగ్ విభాగానికి, మునిరత్నం సీనియర్ అసిస్టెంట్‌ను జీఎస్‌డబ్ల్యూఎస్ విభాగం నుంచి ఇంచార్జ్ సూపరింటెండెంట్ టౌన్ ప్లానింగ్ విభాగానికి, పి శ్రీనివాసులు సూపరింటెండెంట్‌ను రెవెన్యూ విభాగం నుంచి పబ్లిక్ హెల్త్ విభాగానికి, ఇంచార్జ్ సూపరింటెండెంట్‌గా మెప్మా విభాగానికి, బి విజయ సీనియర్ అసిస్టెంట్ ను ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ విభాగం నుంచి ఇంచార్జ్ సూపరింటెండెంట్ జీఎస్‌డబ్ల్యూఎస్ విభాగానికి, ఎన్. నరేంద్ర సూపరింటెండెంట్‌ను కమాండ్ కంట్రోల్ విభాగం నుంచి ఇంజనీరింగ్ విభాగానికి, జి బాల సుబ్రహ్మణ్యం సీనియర్ అసిస్టెంట్‌ను హౌసింగ్ విభాగం నుంచి మెప్మా విభాగం సీనియర్ అసిస్టెంట్‌గా బదిలీలు చేస్తూ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

# అగ్నివీర్ రిక్రూట్‌మెంట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

## గుంటూరు ఆర్మీ రిక్రూట్‌మెంట్ కార్యాలయం కల్నల్ పునీత్ కుమార్

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 2)**
ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాల నుంచి అగ్నివీర్ రిక్రూట్ మెంట్ 2025-26 కోసం దరఖాస్తుల ఆహ్వానిస్తూ అభ్యర్థుల కోసం రిజిస్ట్రేషన్‌ను ప్రారంభిం చినట్లు గుంటూరు ఆర్మీ రిక్రూట్‌మెంట్ కార్యాలయం కల్నల్ పునీత్ కుమార్ తెలిపారు. అగ్నివీర్స్‌లోని వివిధ కేటగిరీలలోకి రిక్రూట్‌మెంట్ కోసం రిజిస్ట్రేషన్ జాయిన్‌ఇండియన్‌ఆర్మీ.ఎన్ఐసీ.ఇన్ ద్వారా చేయవచ్చునని, రిజిస్ట్రేషన్ చివరి తేదీ 10 ఏప్రిల్ 2025 అని, ఒక అభ్యర్థి ఇప్పుడు అగ్నివీర్‌లో రెండు వేర్వేరు కేటగిరీల కోసం దరఖాస్తు చేసుకోవచ్చునని చెప్పారు. ఆన్‌లైన్ కామన్ ఎంట్రన్స్ ఎగ్జామ్ (సీఈఈ)ని తొలిసారిగా తెలుగుతో సహా 13 భాషల్లో నిర్వహిస్తున్నామని, ఎన్‌సీసీఏ, ఎన్‌సీసీ బీ, ఎన్‌సీసీ సీ సర్టిఫికేట్ హోల్డర్లు మరియు అన్ని కేటగిరీలకు మెరిటోరియస్ క్రీడాకారులకు మరియు అగ్నివీర్ టెక్నికల్ కేటగిరీకి ఐటీఐ, డిప్లొమా అర్హత పొందిన అభ్యర్థులకు కూడా బోనస్ మార్కులు ఇవ్వబడతాయని చెప్పారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు చెందిన ఆసక్తిగల అభ్యర్థులందరూ అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్ , అగ్నివీర్ ఆఫీస్ అసిస్టెంట్, అగ్నివీర్ స్టోర్ కీపర్ టెక్నికల్, అగ్నివీర్ ట్రేడ్స్‌మెన్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చునని చెప్పారు. రిక్రూట్‌మెంట్ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తామని, అగ్నివీర్‌గా సైన్యంలో రిక్రూట్‌మెంట్ కోసం మధ్యవర్తులను ఆశ్రయించవద్దని గుంటూరు ఆర్మీ రిక్రూట్‌మెంట్ కార్యాలయం కల్నల్ పునీత్ కుమార్ తెలపారు. ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు అందజేత




**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 2)**
మండల కేంద్రమైన ఉలవపాడు జివిఎస్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ప్రిన్సిపాల్ కే శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలను ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలోకి వచ్చిన విద్యార్థినీ, విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది గారపాటి గోపీ చంద్ ప్రకాష్, జ్యోతి, రఫీ, సుబ్బాచారి, మాధవరెడ్డి, వల్లూరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలి

**రాత్రి వేళల్లో పోలీసులు పెట్రోలింగ్ ముమ్మరం చేయాలి**
**శక్తి యాప్, సైబర్ క్రైమ్, డయల్ 112 వాటి వినియోగం పై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలి**
**చంద్రశేఖరపురం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి, సిబ్బందికి సూచనలు చేసిన జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్**









**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఏప్రిల్ 2)**
చంద్ర శేఖరపురం పోలీస్ స్టేషన్‌ను ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ బుధవారం తనిఖీ చేశారు. పోలీస్ సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని ప్రజలకు మెరుగైన సేవలందించాలని ఎస్పీ సూచించారు. చంద్ర శేఖర పురం పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు, పోలీస్ క్వార్టర్స్, పోలీసు స్టేషన్ పరిధిలోని పరిసరాలను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేసారు. పోలీస్ స్టేషన్‌లో పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని వాటిని త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి తక్షణమే ఫిర్యాదుదారులకు పరిష్కారం అందించాలని, మహిళల భద్రత విషయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, మహిళలు, పిల్లలపై జరిగే అకృత్యాలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు, వారి విధుల వంటి వాటిపై ఆరాతీసి పలు సూచనలు తెలియచేసారు. రాత్రి వేళల్లో పోలీసులు పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, గస్తీ విధులు పటిష్టంగా నిర్వర్తించి నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందజేస్తూ సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. ప్రమాదాల నివారణకు ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్‌లు నిర్వహించాలన్నారు. గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. శక్తి యాప్, సైబర్ క్రైమ్, డయల్ 112 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబు దారీగా ఉంటూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పని చేయాలని తెలిపారు. సీఎస్ పురం పరిధిలోని భైరవ కోనలోని శ్రీ భైరవేశ్వర స్వామి దేవస్థానం జిల్లా ఎస్పీ ముందుగా సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ వెంట కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఎస్‌బి ఇన్స్‌పెక్టర్ రాఘవేంద్ర, పామూరు సీఐ భీమా నాయక్, సియస్‌పురం ఎస్ఐ సుమన్, సిబ్బంది ఉన్నారు.

# ప్రాంగణ ఎంపికల్లో 12 మంది శ్రీ హర్షిణి విద్యార్థులు ఎంపిక



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 2)**
శ్రీహర్షిణి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో బుధవారం దివిస్ కంపెనీ వారి ప్రాంగణ ఎంపికలు జరిగాయి. ఈ ఎంపికలలో 3.16 లక్షల ప్యాకేజీతో మొత్తం 12 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ ప్రతి ఏడాది కేవలం డిగ్రీ మాత్రమే గాక డిగ్రీతో పాటు క్యాంపస్ ప్లేస్మెంట్స్‌ను కూడా నిర్వహిస్తున్న ఏకైక విద్యాసంస్థ శ్రీ హర్షిణి అని తెలిపారు. దీనికి కారణం కళాశాల స్థాపించిన మొదటి సంవత్సరం నుంచి కేవలం డిగ్రీ మాత్రమే కాకుండా డిగ్రీ చేరిన విద్యార్థికి కాంపిటేటివ్ ఎగ్జామ్స్ దృష్టిలో ఉంచుకొని, క్యాంపస్ ప్లేస్మెంట్స్ కు కావల్సిన అర్థమెటిక్, రీజనింగ్, సాఫ్ట్ స్కిల్స్ మొదటి సంవత్సరం నుంచి డిగ్రీ విద్యార్థులకు ఉచితంగా నేర్పించడం జరుగుతుందని తెలిపారు. ఎంపిక కాబడిన విద్యార్థినీ, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గోరంట్ల కవిత , ప్రిన్సిపల్ దాది ఆంజనేయులు, పీజీ కోఆర్డినేటర్ శ్రీనివాస రెడ్డి, ఏవో ర్యాంకర్ శ్రీనివాసరావు, క్యాంపస్ ఇంచార్జ్ ధీరేష్ పవిత్ర క్యాంపస్ ఇన్చార్జి ప్రతాప్, శంకర్, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.



# పాస్టర్ ప్రవీణ్ మృతి పై సమగ్ర విచారణ జరపాలి

## త్రిపురాంతకం మండల పాస్టర్స్

**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, ఏప్రిల్ 2)**
రాజమండ్రిలోని జాతీయ రహదారిలో అనుమానాస్పదంగా మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ చేయాలని త్రిపురాంతకం మండల పాస్టర్స్ నాయకులు డిమాండ్ చేశారు. వారి ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రమైన త్రిపురాంతకం లూథరన్ చర్చి నుంచి శాంతియుత ర్యాలీ మొదలుపెట్టి జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో అనుమానాలను కలిగిస్తున్న పాస్టర్ ప్రవీణ్ కుమార్ మృతి రోడ్డు ప్రమాదంగా చూడకుండా అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రవీణ్ కుటుంబానికి న్యాయం చేయాలని, ఆయన చనిపోవడానికి గల కారణాలు కనిపెట్టి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ మేరకు పలు అంశాలతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ జి.శ్రీనివాసులకి ఆయన కార్యాలయం వద్ద అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని సంఘాల పాస్టర్లు, సంఘ పెద్దలు, యూత్ సభ్యులు, మహిళలు, చిన్నారులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హత కలిగిన వారికి తక్షణమే పెన్షన్ మంజూరు చేయాలి

**బాపట్ల పట్టణంలోని 1వ వార్డులో పర్యటించిన బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు**
**ప్రజల దైనందిన సమస్యలను నేరుగా పరిశీలన**







**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఏప్రిల్ 2)**
అర్హత కలిగిన వారికి తక్షణమే పెన్షన్ మంజూరు చేయాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అధికారులను ఆదేశించారు. ప్రతి మనిషి అభివృద్ధే నా లక్ష్యం, ప్రజల అభీష్టమే నా మార్గం అని నమ్మే ప్రజానాయకుడు, బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు. మన వార్డు -మన ఎమ్మెల్యే కార్యక్రమం బాపట్ల పట్టణంలోని 1వ వార్డులో పర్యటించి, ప్రజల దైనందిన సమస్యలను నేరుగా పరిశీలించారు. పెండింగ్ ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, పంపిణీకి వేగం చేకూర్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు.మురుగు నీటి కాలువలు , డ్రైనేజీ వ్యవస్థ, కాలువలు నిండిపోయి సురక్షితంగా ప్రవహించని ప్రాంతాల్లో తక్షణ స్పందనతో శుభ్రపరిచే పనులకు ఆదేశాలిచ్చారు. డ్రైనేజీ సమస్యలు ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నందున వెంటనే పరిష్కరించాలని అధికారులకు స్పష్టంగా తెలిపారు. చిరకాలంగా శ్రమిస్తున్న వార్డు రహదారుల సమస్యను గుర్తించి, వెంటనే మరమ్మతులు చేపట్టేందుకు సంబంధిత శాఖను ఆదేశించారు. అభివృద్ధికి వాహకంగా మారే రోడ్లపై పూర్తిస్థాయిలో ప్రణాళికతో ముందుకు వెళ్ళాలని సూచించారు. గునివిని గోపాల కృష్ణ రెడ్డి పక్షవాతం వచ్చి బాధపడుతన్న బాధితున్ని పరామర్శించి వేగేశన ఫౌండేషన్ ద్వారా రూ.10,000 ఆర్థిక సాహాయం చేసి వారికి పెన్షన్ ఇప్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యక్షంగా ప్రజల సమస్యలను విని,తక్షణమే చర్యలు తీసుకునే చొరవ అధికారులతో సమన్వయం చేసి సమస్యల పరిష్కారానికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి,మునిసిపల్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు,మందపాటి ఆంధ్రేయ,సోమాల ప్రసాద్, బీరం మరియమ్మ, చెన్నుపాటి హైమావతి,రమాదేవి,నజ్మ, వివిధ శాఖల అధికారులు,తెలుగుదేశం జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులుపాల్గొన్నారు.

# మా నాయకుడు కాకాణి పేరు చేర్చడం విడ్డూరం



### కాకాణి అన్న ఏ తప్పు చేయలేదు
### జగనన్న మళ్ళీ సీఎం అవుతారు
### వైసీపీ రాష్ట్ర స్పోక్స్ పర్సన్ మల్లి నిర్మల



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 2)

నిబద్ధత గల నాయకుడు కాకాణి పేరును అక్రమ మైనింగ్ కేసులో చేర్చడం విడ్డూరంగా ఉందని వైసీపీ స్టేట్ అఫీషియల్ స్పోక్స్ పర్సన్ మల్లి నిర్మల ధ్వజమెత్తారు. గత పది రోజులుగా అక్రమ మైనింగ్‌కు సంబంధించి మాజీ మంత్రి, వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై అధికార పార్టీ నాయకులు చేస్తున్న కక్ష్య సాధింపు చర్యలు పూర్తిగా ఆధారాలు లేనివని బుధవారం జిల్లా వైసీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆమె వివరించారు. ఒకసారి జెడ్పీ ఛైర్మన్‌గా రెండు సార్లు ఎమ్మెల్యేగా ఒకసారి మంత్రిగా ప్రజలకు సేవ చేయడంతో పాటు పార్టీ బాధ్యతలను నిరంతరం నిబద్దతతో చేసే కాకాణి అన్నపై అక్రమ కేసులు పెట్టడం సమంజసం కాదన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా ఆయన పోరాట పటిమను తట్టుకోలేక అధికార పార్టీ నాయకులు వేధింపులకు గురిచేయడానికే ఈ విధంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. గతంలో తమ నాయకుడు కాకాణి మంత్రిగా ఉన్నప్పుడు అక్రమ మైనింగ్‌పై విచారణ చేయాలని ఆదేశించారన్నారు. అప్పటి అధికారులు విచారణ జరిపి నివేదికను అందచేసిన విషయాన్ని గుర్తు చేశారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు అక్రమ మైనింగ్‌పై విచారణ జరిపించిన ఆయనపై తప్పుడు కేసులు బనాయించడం విడ్డూరంగా ఉందన్నారు. ఏ సంబంధం లేకుండా కేవలం అధికారాన్ని అడ్డం పెట్టుకుని వేధింపులకు గురి చేయడం టీడీపీ నాయకులకు అలవాటేనని తెలిపారు. 2003లో ఒక పెద్ద మనిషి మంత్రిగా ఉండి ఒక శాసన సభ్యుడితో కలిసి అక్రమ మైనింగ్ చేసిన సంగతి అందరికి తెలిసిందేనన్నారు. అప్పటి జిల్లా అటవీ శాఖాధికారి స్వయంగా వాహనాలను సీజ్ చేసిన విషయాన్ని ప్రజలు మర్చిపోలేదన్నారు. అధికార పార్టీలో ఉండి ఒక బీసీ వర్గానికి చెందిన ఆ అటవీ శాఖాధికారిని టార్గెట్ చేసి అక్రమ బదిలీ చేశారని తెలిపారు. అప్పట్లో బీసీ నాయకులు మూడు రోజులు గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేసిన సంఘటనను ప్రజలు మర్చిపోలేదన్నారు. మంత్రిగా ఉండి అక్రమాలకు పాల్పడిన ఆయన మంచివాడా... ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తూ తాను మంత్రిగా ఉన్నప్పుడు అక్రమ మైనింగ్ పై విచారణ జరిపించిన కాకాణి మంచివాడా.... ఎవరు మంచివారు అని ప్రజలకు తెలుసన్నారు. వెంకటాచలంలో జరిగిన దాష్టికాలను, అల్లీపురంలో నకిలీ విత్తనాల కేంద్రాన్ని వన సంరక్షణ నిధులను దోచుకున్న వైనాన్ని ప్రజలు మర్చిపోరని, ఎవరు నిబద్ధత గల నాయకుడో అందరికి తెలుసన్నారు. నిరంతరం శ్రమించే తమ నాయకుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై అక్రమ కేసును సంబంధించి స్క్వాష్ పిటీషన్‌తో న్యాయస్థానాన్ని ఆశ్రయించిన తమ నాయకుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డికి కావాలని నోటీసులు పంపించడం వేధింపుల్లోభాగం కాదా అని ప్రశ్నించారు. ఐదు సార్లు ఎన్నికల్లో ఓడిపోయి దింపుడు కల్లాం ఆశల్లాగా ఈ సారి టిక్కెట్ లభిస్తే గెలుస్తామా... ఓడిపోతామా అన్న సందిగ్ధంలో నుంచి గెలిచి అధికారం ఉంది కదా అని ఇష్టమొచ్చినట్లు ప్రవర్తిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని అన్నారు. కాకాణి అన్న కోసం వారం రోజులుగా వెల్లువెత్తుతున్న అభిమానులు, నాయకులు, కార్యకర్తలు ఆదరణ చూసి అధికార పార్టీ నాయకులకు తట్టుకోలేకున్నారని జరిగిన సంఘటనలను వివరించారు. తమ నాయకుడు జగన్ మోహన్‌రెడ్డి మళ్ళీ ముఖ్య మంత్రి అవుతారని, ఇటువంటి అక్రమాలు ఆగడాలు ఎక్కువ రోజులు సాగవని హెచ్చరించారు.

## కోటపాడులో పొగాకు బ్యారన్ దగ్ధం



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 2)

మండలంలోని కోటపాడు గ్రామంలో బుధవారం పొగాకు బ్యానర్ దగ్ధమైంది, స్థానికులు తెలిపిన సమాచారం ప్రకారం అల్లుడు కర్ర మొద్దు గొట్టం మీద జారి పడి ఉంటుందని, పడిన వెంటనే పొగాకు బ్యారన్ పగలు వ్యాప్తి చెంది ఒక్కసారిగా మంటలు వచ్చాయని స్థానికులు తెలిపారు. గ్రామస్తులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనలో సుమారు రెండు లక్షలపై మేరకు ఆస్తి నష్టం జరిగిందని పొగాకు రైతు కొచ్చర్ల కాశీ రావు తెలిపారు.

## 11లోపు కేంద్రీయ విద్యాలయ దరఖాస్తు ఫారాలు అందజేయాలి

### ప్రిన్సిపాల్ కర్తర్ సింగ్ గుర్జర్



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఏప్రిల్ 2)

మండలం రాజపల్లి కేంద్రీయ విద్యాలయ నందు 2025-26 విద్యా సంవత్సరం గాను రెండవ తరగతి నుండి 10 వ తరగతి వరకు ఖాళీగా ఉన్నటు వంటి తరగతులకి రిజిస్ట్రేషన్ 2.04.2025 ఉదయం 10 గంటల నుంచి 1.1.04.2025 సాయంత్రం 4.00 గంటల వరకు (ఆఫ్ లైన్ మూడ్‌లో) ప్రారంభమవుతుంది.

రిజిస్ట్రేషన్ ఫారాలను విద్యాలయ వెబ్ సైట్ నుండి లేదా విద్యాలయలయం నందు పొందగలరు. పూర్తి చేసిన రిజిస్ట్రేషన్ ఫారాలను అన్ని పని దినాలలో కేంద్రీయ విద్యాలయ రాజంపల్లి నందు తప్పనిసరిగా 11.04.2025 సాయంత్రం 4 లోపు సమర్పించాలని కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ కర్తర్ సింగ్ గుర్జర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# గెలిచినా, ఓడినా... నిరంతరం ప్రజల్లోనే ఉన్నాం, ఉంటాం




### శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్, తెదేపా ఆధ్వర్యంలో చలివేంద్రాల ఏర్పాటు
### చలివేంద్రాలు ప్రారంభించిన జీవీ ఆంజనేయులు, లీలావతి దంపతులు




(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 2)

దాదాపు మూడు దశాబ్దాలుగా గెలుపుఓటములతో నిమిత్తం లేకుండా సేవాకార్యక్రమాల్తో ప్రజల మధ్యనే ఉన్నామని, ఇకనుంచి తమ ఫౌండేషన్ సేవలు మరింత విస్తృతం చేస్తామని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, ఆయన సతీమణి, శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ లీలావతి తెలిపారు. ఇప్పటికే తమ సంస్థ తరఫున నిర్వహిస్తున్న ఉపకార వేతనాలు, వైద్య శిబిరాలు, నైపుణ్యాభివృద్ధి, ఇతర కార్యక్రమాలకు అదనంగా సివిల్స్ కోచింగ్‌కు చేయూతను కూడా ఇవ్వాలని నిర్ణయించామన్నారు. శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్, తెలుగుదేశం ఆధ్వర్యంలో బుధవారం వినుకొండ పట్టణంలోని శివయ్య స్తూపం సెంటర్, బస్టాండ్ సెంటర్ వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ లీలావతి ప్రారంభించారు. ఈ సందర్భంగానే వారివురూ శివశక్తి ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని, ప్రజలకు మంచి జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మొదట చీఫ్‌విప్ జీవీ మాట్లాడుతూ 27 సంవత్సరాలుగా ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ ఏడాది నుంచి పల్నాడుజిల్లాలో నిరుపేదలు, దళితులు, వెనకబడినవర్గాలకు సివిల్స్ కోచింగ్‌క సాయం చేస్తామన్నారు. ఇళ్లు లేని ఎస్టీలు, చెంచులు, యానాదులకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం ద్వారా కూడా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, పట్టణ తాగునీటి పథకం కోసం 161 కోట్లు కాదు, 190 కోట్లైనా తెచ్చి మూడేళ్లలో ఇంటింటికీ మంచినీరు అందిస్తామన్నా రు. నాలుగేళ్లలో పల్నాడు వాటర్ గ్రిడ్ ద్వారా నీటి సమస్య పూర్తిగా పరిష్కరిస్తామన్నారు. రామలింగేశ్వర స్వామి గుడికి ఘాట్ రోడ్డు పనులు ఈ వారంలో ప్రారంభించి చేస్తామన్నారు. తర్వాత బీటీ రోడ్, మెట్లదారి, ఆలయాభివృద్ధిని కూడా పరుగులు పెట్టిస్తామన్నా రు. అనంతరం శివశక్తి ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ లీలావతి మాట్లాడుతూ చలివేంద్రాలు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. రాజకీయాలతో సంబంధం లేకుండా ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు చేస్తూనే ఉందన్నారు. కళ్లజోళ్ల పంపిణీ, కంటి శుక్లాల ఆపరేషన్లు, ఉపకార వేతనాలు నిరంతరంగా అందిస్తామన్నారు. కూటమి ప్రభుత్వంతో ప్రజలకు ఎంతో మంచి జరిగిం దని, రాబోయే పదేళ్లలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, మున్సిపల్ ఛైర్మన్ దస్తగిరి, జనసేన నాయకులు నాగశ్రీను రాయల్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



## ఆక్రమణదారులపై చర్యలు తీసుకోండి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం డివిజన్ ఇంచార్జి, ఏప్రిల్ 2)

మార్కాపురం మండల పరిధిలోని రాయవరం గ్రామం నందు 2009 వ సంవత్సరం లో సర్వే నెంబర్ -163/8 లో పేద ప్రజలకు ఇచ్చినటువంటి ఇళ్ల స్థలాలు రాయవరం మాజీ సర్పంచ్ మరికొందరు దౌర్జన్యం గా ఆక్రమమించుకోవడానికి చూస్తున్నారని బుధవారం ఎమ్మార్వో కార్యాలయంలో రాయవరం గ్రామస్తులు నిరసన తెలిపారు. దొంగ పాస్ బుక్ లు తయారు చేసుకొని మా పొలం అంటూ పేదల ఇల్లు నిర్మించుకోవడానికి ఏర్పాటు చేసుకున్న బేస్మెంట్ లను కూల్చేసారని ఆవేదన వ్యక్తపరిచారు. ఇళ్ల స్థలాలు కలిగిన పేదలు అందరు ఎమ్మార్వో కు అర్జీని ఇచ్చి తమకు న్యాయం చెయమని డీటీ తో విన్నవించుకున్నారు.

## ఇద్దరి మధ్య గొడవను రెడ్‌బుక్ రాజ్యాంగమని ఎలా అంటారు?

### బ్రహ్మనాయుడు, వైకాపా నిజాలు తెలుసుకుని మాట్లాడాలి
### మాజీ ఎమ్మెల్యే మక్కెన



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 2)

ఎక్కడో తిరునాళ్లలో ఇద్దరి మధ్య జరిగిన గొడవ, అనంతర పరిణామాలను రెడ్‌బుక్ రాజ్యాంగం, రాజకీయ పరమైన దాడులు ఎలా అంటారంటూ బొల్లా బ్రహ్మనాయుడు, వైకాపాను తెలుగుదదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ప్రశ్నించారు. మేళ్లవాగు అమ్మవారి తిరునాళ్ల సందర్భంగా గుమ్మనంపాడుకు చెందిన ఒక ముస్లిం వ్యక్తి, సాంబిరెడ్డి అనే ఇద్దరి మధ్య వివాదం జరిగిన మాట వాస్తవం అని, ఆ కారణంగా తర్వాత ఇరువర్గాల మధ్య తగవులు జరిగాయని.. దానిని పట్టుకుని బొల్లా తప్పుడు రాజకీయం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్య బొల్లా బ్రహ్మనాయుడు ప్రచారంపై బుధవారం ఈ మేరకు స్థానిక నేతలతో కలసి మీడియాతో మాట్లాడారు. వైకాపా యూత్ పార్టీ నాయకులు అయిన సాంబిరెడ్డి, అతడి బృందం గురించి ఊరిలో ఎవర్ని అడిగినా చెబుతారని, ఆ నిజాలన్నీ దాచి బొల్లా రాజకీయపరమైన లబ్దికోసం లేని విషయాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన స్వల్ప వ్యవధిలోనే చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు, ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో స్థానికంగా అభివృద్ధిని పరుగులు పెట్టిస్తుంటే చూసి ఓర్చుకోలకనే ఇలా వైకాపాకు అలవాటైన తప్పుడు ప్రచారాన్ని మార్గంగా ఎంచుకున్నట్లు కనిస్తోందన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న బిజెపి ఇన్చార్జ్ లెనిన్ కుమార్, పెమ్మసాని నాగేశ్వరరావు, బారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్‌కు వచ్చే అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కారం కావాలి

### ఆలస్యం, అలసత్వానికి బాధ్యత అధికారులదేనని హెచ్చరిక
### ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు








(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 2)

ప్రతివారం బుధవారం రోజున నిర్వహించే ప్రజాదర్బార్‌కు వచ్చే అర్జీలను సకాలం పరిష్కరించా ల్సి బాధ్యత అధికారులపై ఉందని, లేదంటే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు హెచ్చరించారు. ఈ విషయంలో ఎవరు నిర్లక్ష్యంగా ఉన్నా సహించబోనని, ప్రజలు మళ్లీ మళ్లీ అదే సమస్యతో రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. వినుకొండలోని తన కార్యాలయంలో బుధవారం ఆయన ప్రజాదర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చొరవ చూపారు. ఈ సందర్భంగా 80 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. వీటిలో వివిధ కార్పొరేషన్ల లోన్లు, విద్యుత్, తాగునీరు, గృహాలకు సంబంధించినవి ఎక్కువగా ఉన్నాయి. ఈ సందర్భంగా చీఫ్‌విప్ జీవీ మాట్లాడుతూ "ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడమే ప్రజాదర్బార్ ప్రధాన లక్ష్యమన్నారు. అందుకే ప్రతి అర్జీని ఓపికగా పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధితులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అర్థం చేసుకుంటూ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు ఇస్తున్నామన్నారు. తమకు వస్తున్న ఆర్జీలను స్కాన్ చేసి కూడా పంపడం ద్వారా అధి కారుల్లో జవాబుదారీతనానిక కృషి చేస్తున్నామని, రానున్న రోజుల్లో ప్రజాదర్బార్‌ను మరింత సమర్థంగా తీర్చిదిద్దుతామని, ఈ కార్యక్రమం స్ఫూర్తిని అర్థం చేసుకుని అధికారులు క్రియాశీలకం గా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు, జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పర్యటన

### జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్







(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఏప్రిల్ 2)

పీసీపల్లి మండలం, దివాకరపల్లె గ్రామం వద్ద ఏర్పాటు చేయనున్న రిలయన్స్ సీబీజీ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమానికి రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ విచ్చేసిన సందర్భంగా హెలిప్యాడ్ ఏరియా వద్ద ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభలో ఉపన్యసించి తిరిగి బయలుదేరారు. ముందుగా హెలిప్యాడ్, వి.ఐ.పి రూట్, బందోబస్తు, సభా వేదిక, డ్రోన్ కెమెరాలతో చుట్టూ ఉన్న ప్రదేశాన్ని, పార్కింగ్ ప్రదేశాలను, భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పరిశీలించి అధికారులకు పలు సూచనలు తెలియచేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన బందోబస్తు , భద్రతా ఏర్పాట్లు చేసి మంత్రి పర్యటన విజయవంతంగా నిర్వహించారు. బందోబస్తుల పాల్గొన్న పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 2)

మండలంలోని ముత్తరాజుపాలెం ముప్పాళ్ళ పోయే రహదారిలో బుధవారం 10 గంటల సమయంలో ట్రాక్టర్ బోల్తా పడి సర్వేపల్లి వెంకయ్య మృతి చెందాడు. ముప్పాళ్లకు ట్రాక్టర్ ఇసుక తెచ్చే నెపముతో వెళుతున్న సందర్భంలో ట్రాక్టర్ అదుపుతప్పి పక్కనే ఉన్న లోయలో పడటం వల్ల ప్రమాదం జరిగి వెంకయ్య తీవ్ర గాయాలై, అక్కడికక్కడే మృతి చెందాడు. ట్రాక్టర్ డ్రైవర్ లేత వడ్ల రామకృష్ణ, సర్వేపల్లి వెంకట్రావుకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించారు. మృతుడు కుమారుడు వెంకట్రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పొన్నలూరు పోలీస్ స్టేషన్లో, స్టేషన్ హౌస్ ఆఫీసర్ బి. మాలకొండయ్య సంఘటన స్థలాన్ని సందర్శించి అనంతరం పోస్టుమార్టం నిమిత్తం



కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అనుక్ తెలిపారు. మృతుడు వెంకయ్య, రామకృష్ణ, వెంకట్రావు ముగ్గురు ముత్తరాజుపాలెం గ్రామస్తులని అని అన్నారు.

## 4న సర్వసభ్య సమావేశం

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 2)

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నాలుగో తేదీన శుక్రవారం 2.30 నిమిషాలకు సర్వసభ్య సమావేశం జరుగుతుందని బుధవారం ఎంపీడీవో డాక్టర్ పి సుజాత ఒక ప్రకటనలో తెలిపారు.

# రాష్ట్రంలోనే మొదటి రిలైన్స్ సిబిజి ప్లాంట్ కనిగిరి

### ఉగ్రన్నకే అగ్ర తాంబూలం అన్న లోకేశ్ బాబు
### రైతును రాజుగా మార్చే దిశగా రైతు బిడ్డ ఉగ్రన్న
### మాజీ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కె.రాబర్ట్ (రోబో)

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఏప్రిల్ 2)

భారత్‌లో 2035 నాటికి కర్బన ఉద్గారాలను జీరోస్థాయికి తేవడమే లక్ష్యంగా సాంప్రదాయేతర ఇంధన వనరులను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధమైన కృషి జరుగుతోంది. ఈ లక్ష్యసాధన కోసం విజనరీ లీడర్ చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేగవంతంగా అడుగులు వేస్తోంది. రాష్ట్ర మానవవనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చొరవతో రిలయన్స్ సంస్థ రూ.65వేల కోట్లతో 500 కంప్రెస్డ్ బయో గ్యాస్ (సిబిజి) ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు ఏపీ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా రిలయన్స్ తొలి సిబిజి ప్లాంట్‌ను ప్రకాశం జిల్లా కనిగిరిలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తోపాటు ఇతర మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి , ప్రకాశం జిల్లాలోని ఎమ్మెల్యేలు, నియోజక వర్గ ఇంచార్జులు, రిలయన్స్ ఇండస్ట్రీస్ డైరక్టర్ పిఎంఎస్ ప్రసాద్, ఆర్ఐఎల్ మెంటర్ పివిఎల్ మాధవరావు, రిలయన్స్ బయో ఎనర్జీ బిజినెస్ సిఇఓ హరీంద్ర కె. త్రిపాటి పాల్గొన్నారు. బయో ఇంధన రంగంలో ఇదొక మైలురాయిగా నిలవనుంది. రాబోయే 5ఏళ్లలో రిలయన్స్ ఏర్పాటుచేసే 500 సిబిజి ప్లాంట్లకు అనుబంధంగా ఎనర్జీ ప్లాంటేషన్ ద్వారా 5లక్షల ఎకరాల బంజరు భూమి ఉపయోగంలోకి వస్తుంది. రాష్ట్రంలో 2.5లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగావకాశాలు లభిస్తాయి. అన్నిప్లాంట్లు ఉత్పత్తి ప్రారంభిస్తే ప్రతిఏటా 40లక్షల మెట్రిక్ టన్నుల కంప్రెస్డ్ బయోగ్యాస్ ఉత్పత్తి అవుతుంది. వ్యవసాయ అవశేషాలు, పారిశ్రామిక వ్యర్థాలు, మున్సిపల్ ఘన వ్యర్థాలు, ఇంధన పంటల ఆధారంగా రిలయన్స్ సంస్థ పాన్ ఇండియా సీబీజీ ప్లాంట్లను నిరర్థక భూముల్లో ఏర్పాటు చేస్తోందన్నారు. రిలయన్స్ సంస్థ దేశవ్యాప్తంగా 4 ఇంటిగ్రేటెడ్ సిబిజి హబ్‌లను విభిన్న బంజరు భూముల్లో ఏర్పాటు చేస్తుండగా, అందులో ప్రకాశం జిల్లాలో ఒక హబ్ ఏర్పాటుచేస్తోంది. ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం, అనంతపూర్, చిత్తూరు, కడప జిల్లాల్లో అధికంగా బంజరు భూములు ఉన్న ప్లాంతాల్లో సిబిజి ప్లాంట్లను ఏర్పాటు చేస్తారు. రాష్ట్రంలోని నిరర్థక భూముల్లో కేవలం 3నుంచి 4శాతం భూమిలో ఎనర్జీ క్రాప్స్ ద్వారా పునరుత్పాదక ఇంధనాన్ని ఉత్పత్తి చేసే లక్ష్యంతో రిలయన్స్ 500 ఇంటిగ్రేటేడ్ సిబిజి ప్లాంట్లను ఏర్పాటు చేస్తోంది. సిబిజి ప్లాంట్, క్యాప్టివ్ ఎనర్జీ ప్లాంటేషన్ కోసం ప్రతిప్లాంటుకు వెయ్యి ఎకరాల బంజరుభూమి అవసరమవుతుంది. ఒక సిబిజి ప్లాంటు నెలకొల్పడానికి రిలయన్స్ బయో ఎనర్జీ సంస్థ రూ.130 కోట్లు ఖర్చు చేస్తుంది. ఇందులో ప్లాంటు ఏర్పాటుకు రూ.105కోట్లు, సమీప బంజరుభూముల పునరుజ్జీవనానికి రూ.25కోట్లు వెచ్చిస్తుంది. ప్రతి సిబిజి ప్లాంటు ఏటా 7,800 మెట్రిక్ టన్నుల కంప్రెస్డ్ బయోగ్యాస్ తో పాటు 22వేల మెట్రిటన్నుల హైక్వాలిటీ ఫెర్మినేటెడ్ మాన్యూర్‌ను ఉత్పత్తిచేస్తుంది. దీని ద్వారా 3వేల ఎకరాల భూమిని సారవంతంగా మార్చవచ్చు. రాష్ట్రంలో నిరుపయోగంగా ఉన్న 5.5లక్షల బంజరుభూముల్లో హైబ్రిడ్ నేపియర్ గ్రాస్, ఇతర ఎనర్జీ పంటలను పెంచడం ద్వారా ఇంటిగ్రెటెడ్ సిబిజి ప్లాంట్లను నెలకొల్పాలని రిలయన్స్ సంస్థ నిర్ణయించింది. సిబిజి ప్లాంట్ల నుంచి ఉత్పత్తి అయ్యే గ్రీన్ ఫెర్టిలైజర్ ను ఉపయోగించి నిరర్థక భూములను ఉత్పాదక భూములుగా మారుస్తారు. దీనిద్వారా ప్లాంట్లు నెలకొల్పే ప్రాంతాల్లో యువతకు ఉపాధి లభిస్తుంది. రిలయన్స్ సిబిజి పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు మెరుగవుతాయి. సిబిజి ప్లాంట్ లకు సమీపంలో ఉత్పత్తి అయ్యే సేంద్రీయ ఎరువుతో సమీప ప్రాంత నిరర్థక భూములను సారవంతంగా మార్చడానికి ఆస్కాం మేర్పడుతుంది. భారత్‌లో 13 కేటగిరిలకు చెందిన 160 మిలియన్ ఎకరాల బంజరుభూమి ఉండగా, వాతావరణంలో మార్పుల కారణంగా ప్రతిఏటా నిరర్థక భూమి పెరుగుతూ వస్తోంది. దేశంలోని మొత్తం బంజరుభూమిలో 50శాతం భూమి రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లోనే ఉంది. సిబిజి ప్లాంట్ల ఏర్పాటు ద్వారా పెద్దఎత్తున పారిశ్రామికీకరణ జరిగి జిడిపి వృద్ధి చెందుతుంది. అన్ని సిబిజి ప్లాంట్లలో ఉత్పత్తి ప్రారంభమైతే రోజుకు 9.75 లక్షల ఎల్ సివిలను నింపుతుంది. ఇది మొత్తం ఇంధన అవసరాల్లో 5శాతాన్ని భర్తీ చేస్తుంది. సిబిజి ప్లాంట్ల ద్వారా ఉత్పత్తి అయ్యే 110లక్షల మెట్రిక్ టన్నుల సేంద్రీయ ఎరువు ద్వారా 15లక్షల ఎకరాల భూములను సారవంతంగా మార్చేందుకు ఉపకరిస్తుంది. రాష్ట్రంలో మొదటి సీబిజి ప్లాంట్ కనిగిరి నియోజక వర్గంలో ప్రారంభించుటలో శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కృషి ఎనలేనిదని రైతును రాజుగా మార్చే ప్రయత్నంలో ఉగ్రన్న అగ్ర భాగాన ముందున్నారని మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కె.రాబర్ట్ తెలిపారు. రైతులకు కౌలు వేల రూపాయలు లభించడమే గాక చుట్టూ ప్రక్క భూములు సారవంతమయ్యేందుకు బయో గ్యాస్ ప్లాంట్ ఉపకరిస్తుందని అన్నారు. కనిగిరిలో మార్పు మొదలైందని మార్క్ కనపడుతుందని ఈ సందర్భంగా చెప్పారు. కనిగిరిని కనక పట్టణంగా చేయుటకు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని, ఈ గడ్డ ఆ ముద్దు బిడ్డకు ఎప్పటికీ ఋణపడి ఉంటుందని తెలిపారు.



## ప్రాంగణ ఎంపికలో ఎస్ఎస్ఎన్ విద్యార్థులకు ఉద్యోగాలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 2)

స్థానిక మంగమూరు రోడ్డులోని ఎస్ఎస్ఎన్ డిగ్రీ కాలేజీలో గ్లోబల్‌వన్ సర్వీసెస్ కంపెనీ వారు నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో 14 మంది విద్యా ర్థులు ఉద్యోగాలు సాధించినట్లు, వారికి సంవత్సరానికి వేతనం 1.8 నుంచి 2.4 లక్షలు ప్యాకేజీని ఆ కంపెనీ వారు ఇవ్వనున్నట్లు కాలేజీ చైర్మన్ యల్లటూరి రామకృష్ణారెడ్డి తెలియచేశారు. కాలేజీ ప్రిన్సిపాల్ వై సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరంలో ఇప్పటివరకు మొత్తం 87 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించినట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ కాలేజీలో చేరి ఫైనల్ ఇయర్‌లో ఉన్న ప్రతి విద్యార్థికి ఉద్యోగం కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు సునీల్ కుమార్, అనిల్ కుమార్, సుభాని, కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ టి రాజశేఖర్‌రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



## నారా లోకేష్‌కు స్వాగతం పలికిన జనసేన నాయకులు వరికుటి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఏప్రిల్ 2)

పీసీపల్లి మండలం దివాకరపల్లెలో రాష్ట్ర ప్రభుత్వం, రిలయన్స్ ఆధ్వర్యంలో భారీ పరిశ్రమకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి నారా లోకేష్‌కు కనిగిరి జనసేన నాయకులు వరికుటి నాగరాజు పూల బొకే అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ బయోగ్యాస్ ప్లాంట్ రావడం ద్వారా ఈ ప్రాంత రూప రేఖలు మారిపోనున్నాయని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతం భవిష్యత్తు లో పెద్ద ఎత్తున అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు.

## స్వర్ణ గీతకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా టీడీపీ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షుడు రసూల్



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 2)

ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ మెంబర్‌గా ప్రమాణస్వీకారం చేసిన డాక్టర్ స్వర్ణ గీతను ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షుడు రసూల్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు మంచి సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు.

## మాచర్లలో ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభం



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఏప్రిల్ 2)

మాచర్ల పట్టణంలోని శ్రీ రామకృష్ణ సేవా సమితి వారి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద సేవాశ్రమం నందు పదవ తరగతి పూర్తయిన విద్యార్థిని, విద్యార్థులకు పాలిటెక్నిక్, ఏపీఆర్జేసీ, స్పోకెన్ ఇంగ్లీష్ కోచింగ్ లకు సంబంధించి ఉచిత శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్నట్లు శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణా తరగతుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి, జూలకంటి అక్కిరెడ్డిలు హాజరై శిక్షణా తరగతులు ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# రిలయన్స్ బయోగ్యాస్ ప్రారంభోత్సవం సందర్భంగా

# రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పర్యటన దృశ్య మాలిక



(తరువాయి 10లో...)















## రిలయన్స్ బయోగ్యాస్ ప్రారంభోత్సవం సందర్భంగా

# రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పర్యటన దృశ్య మాలిక





























